తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
# 28వ వార్షికోత్సవ
ప్రత్యేక అనుబంధం
మెదక్ | సంగారెడ్డి
2024
పేజీలు 24







# వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
















ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలిపి...ప్రతి పదాన్ని ప్రగతి పథం వైపు నడిపిస్తూ....ప్రతి కథనంతో కనువిప్పు కలిగిస్తూ...జనం గుండెల్లో నిలిచిన పాతికేళ్ల శిఖరం...వార్త మూలకున్న సమస్యలను మాలగామార్చి...అవినీతి అంతానికి అలుపెరుగక శ్రమిస్తూ ...కాలమనే కాగితంపై ఆశయాలనే అక్షరాలుగా మలిచి..సమస్య ఏదైనా గుండె ధైర్యాన్ని ప్రదర్శిస్తూ నవ సమాజ నిర్మాణానికి దిక్సూచిగా ..విభిన్న కోణాల్లో సమగ్ర సంచికలను అందించే సవ్యసాచిగా...ఎంతో మంది జీవితాలకు వెలుగు బాటలు చూపిన సంబ్బండ వర్గాల నేస్తాం...28సంవత్సరాలుగా సహకరిస్తున్న పాఠకులకు,ప్రకటన కర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు ..

-మీ
జి.వెంకటేష్ గౌడ్ ,బ్యూరో ఇంచార్జీ ,
మెదక్ ,సంగారెడ్డి జిల్లా












## జిల్లాకు వరప్రదాయని సింగూరు ప్రాజెక్టు



సింగూరు ప్రాజెక్టు దృశ్యం

సంగారెడ్డి జిల్లాకు సింగూరు ప్రాజెక్టు వరప్రదాయినిగా నిలుస్తోంది. ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, మహారా ష్ట్రాల్లో వర్షాలు కురిసే

8లో















# వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు




# నాడు వెల వెల.. నేడు కళ

- కొరిన వారింట బంగారమౌతున్న బొడ్మట్‌పల్లి వీరభద్రుడు
- నేటి నుంచి బొడ్మట్‌పల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

గత కొనేళ్లుగా పురాతన ఆలయం అభివృద్ధికి నోచుకొక వెల వెల బొయింది. ఈ ఆలయం మారు మూల ప్రాంతంలో కాదు.. జాతీయ రహదారిని అనుకోని ఓ గుట్ట.. ఆగుట్టపై పక్షుల కిల కిల రావాలతో కూసే అహ్లాద వాతవారణంలో శ్రీ వీరభద్రుని దేవాలయం ఉంది. అందులో శ్రీ వీరభధ్రుడు భధ్రకాళీ అమ్మవారితో కొలువు దీరారు. ఈ ఆలయం నేడు నిత్య పూజ కార్యక్రమాలతో కళ కళలాడుతోంది. కొరిన వారి ఇంట బంగారమౌతున్న బొడ్మట్‌పల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రాలయం 161వ జాతీయ రహదారిని అనుకొని ఉన్న మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి శ్రీభద్రకాళీ సమేత వీరభద్రల దేవాలయం గుట్టపై కొలువుదీరారు. గత 15 సంవత్సరాల నుండి భక్తుల సహకారంతో నిత్యాభివృద్ధి జరుగుతొంది. అప్పట్లోన గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో వెనక భాగం నుంచి మట్టీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. వీరశైవలింగాయత్ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తుల, దాతల సహాయ సహాకరాలతో ఆలయ ఆభివృద్ధికి శ్రీకారం చూట్టారు.

5లో






























# నాడు వెల వెల.. నేడు కళ

(4 పేజీ తరువాయి)

2012లో ఆలయాన్ని సందర్శించి భక్తుల సౌకర్యార్థం కోసం అప్పటి ఉమ్మడి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ 12. లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి ఆలయానికి సీసీ రోడ్డు నిర్మింపజేశారు. పదేళ్లు గడిచిన పాలకులు మారారు కాని దేవాలయ అభివృద్ధికి కృషి చేయలేదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లోనభారీ మేజార్టీతో గెలుపొందిన తెలంగాణ రాష్ట్ర వైధ్య ఆరోగ్య, అండ్‌సైన్స్ టెక్నాలజి శాఖ మత్యులుగా పదవీ భాధ్యతలు చేపట్టిన దామోదర్ రాజనర్సింహ ఆలయానికి వెళ్లే సీసీ రోడ్డు వెడల్పుకు 5 లక్షల రూపాలయను మంజురు చేసి నిర్మాణం పూర్తి చేయించారు. దీంతో కొరిన కొర్కెలు తీర్చే వీరభద్రాలయ అభివృ ద్ధికి మంత్రి దామోదర్ నిధుల మంజూరి చేసి ఆ పనులు పూర్తి చేయించడం పట్ల భక్తులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల, దాతల వివరాలతో ఆల య అవరణంలో ప్రహరి గొడ నిర్మాణం, షేడ్ల నిర్మాణం, సత్రాల నిర్మాణం, 12 లక్షల రూపాయలతో రథం లాంటి కార్యక్రమాలతో ప్రతి ఏటా దాతల సహయ సహకారాలతో ఆలయం ప్రగతి పథంలో ముందుకు సాగుతొంది. దీంతో ఆలయ ప్రాంగణంలో పెళ్లిళ్లు, పెరంటాలలతో ప్రతి నిత్యం దూప దీపనైవేద్యాతలో పూజ కార్యక్రమాలతో దేవాలయం ఓం నమోశివాయ అంటూ శివనామ స్మరణతో మారుమ్రోగుతుంది. కొరిన వారింట కొంగు బంగరమౌతున్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రులను భక్తులు దర్శించుకొని వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటి కొరుతొంది.















# బాల్యంపై..స్మార్ట్ దెబ్బ..

**స్మార్ట్‌గా బలవుతున్న చిన్నారులు..**
**పెరుగుతున్న నేత్ర సమస్యలు..**
**మెదడుకూ ముప్పేనంటున్న నిపుణులు**

కొందరు అన్నం తినకుండా బతుకుతున్నారేమో కానీ.. మొబైల్ (స్మార్ట్ ఫోన్) లేకుండా క్షణమైనా ఉండలేని పరిస్థితి.. ఉదయం నిద్ర లేవగానే తాకే మొదటి వస్తువు, రాత్రి నిద్రపోయేటప్పుడు వదిలే చివరిది మొబైల్ అంటే తప్పకుండా ఒప్పుకోవాలి.. వీటి వల్ల లాభాలు ఎన్ని ఉన్నాయో...నష్టాలు అంతకుమించి ఉన్నాయి.. జియో పుణ్యమానీ ప్రతి ఒక్కరూ అన్‌లిమిటెడ్ ఇంటర్నెట్‌తో ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లకు అతుక్కుపోతున్నారు.. వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్లలో కాలక్షేపం చేస్తూ..వారి ఇష్టాలను షేర్‌చేస్తూ వచ్చే లైకులతో మురిసిపోతున్నారు..మహిళలు, వృద్ధులు, చిన్నారులు, యువకులు, యువతులు ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్లలో నిమగ్నమయ్యారు. చిన్నా పెద్ద తేడా లేకుండా విద్యార్థుల నుండి వృద్ధుల వరకు ఇంటర్నెట్ వినియోగిస్తున్నారు. స్మార్ట్ ఫో న్లు పిల్లలపై తీవ్ర దుష్ప రిణామాలను కలిగి స్తున్నాయి. దృష్టి లోపంతో పాటు మెద డుపై ఒత్తిడి పెరిగి జ్ఞాపకశక్తి తగ్గే అవకాశం అధికమని నిపుణుల మాట. అధిక సామర్థ్యం ఉన్న కళ్ల జోడు వాడే పిల్లల సంఖ్య రోజు రోజుకు పె రుగుతుంది. పిల్లలు ఎక్కువగా టీవీలు, ల్యాప్ టాప్ లు, స్మార్ట్ ఫోన్లకు అతు క్కుపోవడం, ఎలక్ట్రానిక్‌పరికరాలు ఎక్కువగా ఉపయోగించడవేం కంటి సమస్యలకుప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**స్మార్ట్ ఫోన్లకే మొగ్గు..:**

పిల్లలు కంప్యూటర్లు, ల్యాప్‌టాప్ లు ఉన్నా, ఎక్కువ మంది చిన్నారులు స్మార్ట్ ఫోన్లకే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది.






















## నిత్య పూజలతో విరాజిల్లుతున్న శ్రీ జలాంజనేయస్వామి ఆలయం



భక్తుల కోరికలు తీరుస్తువారికి కొంగుబంగారమై ప్రతినిత్యం నిత్య దూపదీప నైవేధ్యలతో ప్రత్యేక పూజలతో విరాజిల్లుతున్న జలహనుమాన్ ఆలయంలో వెలిసిన శ్రీ జలాంజనేయస్వామి దివ్య క్షేత్రం. నర్సాపూర్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామశివారులో నర్సాపూర్ మెదక్ ప్రధాన రహదారిలో జలహనుమాన్ ఆలయం లోశ్రీజలాంజనేయ స్వామి కొలువై ఉన్నారు. ఈ ఆలయ విశేషాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం .....పెద్దచింతకుంట గ్రామంలో 1996...1997 సంవత్సరంలో గ్రామానికి చెందిన పత్రాల యాదాగౌడ్, పత్రాల ప్రభుగౌడ్ లతో పాటు పలువురు హనుమాన్ దీక్షమాల వేయడం జరిగింది. ఆ సంవత్సరం గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయంలో రోడ్డు పక్కన గల హనుమాన్‌విగ్రహం వద్ద పూజలు చేయడం జరిగింది. అటుతర్వాత సంవత్సరం నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డు పక్కన గలకాలనీలో హనుమాన్ విగ్రహం పెట్టాలని హనుమాన్ దీక్షా స్వాములు,గ్రామస్తులు నిర్ణయించారు. గ్రామంలో ఉన్న లక్ష్మినర్సింహ్మాస్వామి ఆలయం వద్ద ప్రస్తుతం ఉన్న జలహనుమాన్ విగ్రహం అప్పటి గ్రామ పెద్దలు బట్టు బుచ్చంరాజు, వడ్ల సుదర్శనాచారి తదితర పెద్దలను తీసుకుపోయి పెట్టడం జరిగింది. పెద్ద లు పెట్టిన విగ్రహానికి పూజలకు నోచుకోక లక్ష్మినర్సింహ్మాస్వామి ఆలయం వద్ద ఖాళీ స్థలం ఉండటంతోఅక్కడి నుండి విగ్రహన్ని తీసుకువచ్చి పెద్దచింతకుంట గేటు వద్ద ఆవిగ్రహాన్ని పెడితే దారి వెంబడి వెళ్ళె వారు హనుమాన్ స్వామికి మొక్కుకుంటు వెల్తారని గ్రామస్తులు నిర్ణయించి గ్రామ గేటు వద్ద రోడ్డు పక్కన చెట్ల పొదలో స్థలం నిర్ణయించడం జరిగింది. ఈ క్రమంలోనే హనుమాన్ దీక్ష మాల వేసుకున్న పత్రాల ప్రభుగౌడ్ కలలో ఈ ప్రాంతంలో గుడి గోపురం, గుండం ఉన్నట్లు కల వచ్చింది. ఈ విదంగా మూడు రోజుల పాటువరుసగా పత్రాల ప్రభుగౌడ్‌కలలో వస్తుంది. ఈవిదంగా కల వస్తుందేమిటని 4 వ రోజు పత్రాల ప్రభుగౌడ్ బెందడి తీసుకు రావడానికి ఇప్పుడున్న జలహనుమాన్ ఆలయం ఉన్న చోటుకు వెళ్ళడం జరిగింది. ఈ విదంగా లేబర్ లు బెందడి తీస్తుండగాప్రభుగౌడ్ పురాతన ఆలయంవద్ద ఏమి ఉందోనని ఆలయం వద్దకు వెళ్లి ప్రభుగౌడ్ తిరిగి వస్తుండగా ఈ ప్రాంతంలోని భూమి పైన నీటిపదన కనబడటంతో ఈ వేసవీ కాలంలో ఈ నీటిపదన ఎక్కడిదని ఒక పారతో ఒక చిన్న గుంత తీశాడు ఈగుంత తీయగానే నీరురావడం జరిగింది. గుంతలోనుండి నీటిని ఎంత తీసినా ఆ గుంతలోనుండి నీరువస్తునే ఉన్నాయి ఈ విషయం గ్రామస్తులకు తెలియజేయగా ప్రభుగౌడ్ కలలో కనిపించిన విదంగా ఈ ప్రాంతంలో జలం, గుండం కలలో వచ్చినందున రోడ్డు పక్కన ఉన్న ఈ స్థలంలో గుడి కట్టాలని నిర్ణయించుకున్నారు. హనుమంతుడే ప్రభుగౌడ్ కలలోకనిపించి గుడి కట్టాలని సూచించినందున గ్రామస్తులు అందరు నిర్ణయించి జలం ఉన్న చోట ఆలయాన్ని నిర్మించారు. అప్పటి నుండి ఈ ఆలయానికి జలహనుమాన్ ఆలయమని పేరు వచ్చింది. దేవుడి మహిమతో ఎండకాలంలో ఇక్కడ నీళ్ళు రావడంవల్ల ఇక్కడే హనుమాన్ ఆలయం నిర్మించాలని గ్రామస్తులందరు తీర్మాణించుకున్నారు. మొదటగా ఈ ఆలయాన్ని చిన్నగా రేకుల షెడ్డు వేసి ఆంజనేయస్వామి విగ్రహాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో విగ్రహాన్ని ప్రతిస్టించారు. అటు తర్వాత ఆలయానికి స్లాబ్‌తో ఆలయాన్ని నిర్మించారుఈ గుంతలోని జలాన్ని ఎంత తీసేసిన జలం ఊటగా వస్తున్నందున ఈ ఆలయాన్ని జలహనుమాన్ ఆలయంగా పేరు నిర్ణయించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఈఆలయంలో జలం ఉన్న గుంతను గుండంగా మార్చారు. ఈ గుండంలోని నీళ్ళను సేవిస్తే పలు వ్యాధులు తగ్గుతాయని ప్రజలకు విశ్వాసం కలిగింది. ఈజలంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారన్నది ప్రజలకు నమ్మకం ఏర్పడింది. దీంతో ఈ జలహనుమాన్ ఆలయం దినదినాబివృద్ధి చెందగా భక్తులు ,ప్రజలుఅధిక సంఖ్యలోతరిలివచ్చి ప్రత్యేక పూజలు చేసి తరిసున్నారు. దినదినాభివృద్ధి చెందిన పెద్దచింతకుంట గ్రామ శివారులో ని జలహనుమాన్‌ఆలయంలో వెలిసిన శ్రీ జలాంజనేయస్వామికి అప్పటి ఆలయ కమిటీ చైర్మన్‌లు పత్రాల ప్రభుగౌడ్, వడ్ల సుధాకర్‌చారి, సర్పంచ్ గుండె వివకుమార్, గురుస్వామి పత్రాల యాదాగౌడ్, పెద్దలు బిక్షపతిగౌడ్ ల అధ్వర్యంలో ఆలయ పూజారి రాదాకృష్ణ శర్మను నియమించగా ఆయన ప్రతి రోజు వేద మంత్రాల మధ్యన దూపదీప నైవేధ్యాలను సమర్పిస్తు ప్రత్యేక పూజలునుచేయడం జరుగుతుందిఈ మేరకు ఈ ఆలయంలో శ్రీజలాంజనేయస్వామికి ప్రతి మంగళవారం, శనివారాల్లో ప్రత్యేక పూజలుచేయడంవల్ల ఈ వారాల్లో భక్తులుఅధిక సంఖ్యలోవచ్చి జలాంజనేయస్వామికి అభిసేకం, పంచామృతిబిషేకం,ప్రత్యేక పూజలతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ ఆలయానికి అన్నదానం నిర్వహణకు పెద్ద షెడ్డు నిర్మాణం, ప్రధాన రోడ్డు నుండి సిసి రోడ్డు, బోర్, మిని వాటర్‌ట్యాంక్, రెండుగదులు నిర్మాణం కాగా ఈ ఆలయ ప్రాంగణంలో పెద్ద ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించడం, ప్రధాన రోడ్డు కు స్వాగత తోరణం ఏర్పాటు వంటి పనులు జరిగాయి.. ఈ అభివృద్ధి పనులన్ని దాతల సహకారం తోచేయడం జరిగింది. ఈ జలహనుమాన్ ఆలయానికి మన జిల్లానుండి కాక సంగారెడ్డి, పటాన్‌చెరు. హైద్రాబాద్, నర్సాపూర్ తో పాటు ఇతర ప్రాంతాల నుండి భక్తులు తరిలి వచ్చి శ్రీజలాంజనేయస్వామిని దర్శించుకొని తరిస్తున్నారు.

ఈమేరకు శ్రీజలాంజరేయస్వామికి నిత్య దూపదీప నైవేధ్యాలతో పాటు ప్రత్యేక పూజలు, సత్యనారాయణవ్రతాలు జరుగుతూ విరాజిల్లుతున్నాడు,. ఈఆలయమ అబివృ ద్ధికి హనుమాన్ దీక్షా గురుస్వాము లు పత్రాల యాదా గౌడ్, పత్రాల ప్రభుగౌడ్, తాజా మాజీ సర్పంచ్ గుండె శివకు మార్, మాజీ ఆల య కమిటీ చైర్మన్ వడ్ల సు ధాకర్‌చారి , గ్రామ పెద్దలు కాటం బక్షపతిగౌడ్ లతో పాటు గుండెయాదయ్య, వెంకటయ్యగౌడ్ తదితర గ్రామపెద్దల సహకారంతో జలహనుమాన్ ఆలయం దినదినాభివృద్ధి చెందుతుంది.




































# జిల్లాకు వరప్రదాయని సింగూరు ప్రాజెక్టు

(3వ పేజీ తరువాయి)

అక్కడి నుంచి వరద నీరు పరవళ్లు తొక్కుతూ సింగూరు డ్యాంలోకి చేరుకుంటాయి. జిల్లా ప్రజల తాగు, సాగు నీటి కొరకు 1979లో ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టి దశాబ్ద కాలంలో 7989 లో ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తి చేశారు. ప్రాజెక్టు పొడువు 7520 మీటర్లుగా విస్తరించి ఉంది. అప్పుపీడనం ప్రభావంతో ప్రాజెక్టులోకి కొంత వరద నీరు చేరుకుంది. తుఫానుకు ముందు ప్రాజెక్టు ఎండిపోయే దిశలో ఉండేది. ప్రాజెక్టులోని నీరు చేరుకుంటుండడంతో అన్నదాతల ఆశలు చిగురిస్తున్నాయని చెప్పవచ్చు. ప్రస్తుతం ప్రాజెక్టులో 1 వేయి 120 క్యూసెక్కుల నీరు ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 29917 కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 2113. 962గా ఉందని ప్రాజెక్టు రికార్డులు ధృవీకరిస్తున్నాయి. ప్రాజెక్టు ఎడమ, కుడి కాలువల ద్వార రైతులు సాగు పంటలకు సాగునీటి సరఫరా లేకపో వడంతో రోదిస్తున్న రైతులకు అందోల్ మండలంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ, తాలెల్మ, ఎత్తిపోతల ద్వార వ్యవసాయం సాగు కోసం 41 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నా రు. సాగు నీటి కొరకు కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టు నుంచి సాగు నీరు విడుదల కాకపోవడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. సింగూరు ప్రాజెక్టు నిండు కుండలా ఉంటే కాని సాగునీటిని కాలువల ద్వార విడుదల చేసే అవకాశాలు ఉండవని అధికారులు పేర్కొంటున్నారు. మండలం తో పాటు ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురిస్తేనే ప్రాజెక్టు నిండు కుంటుందని రైతులు ఆశిస్తున్నారు.






# వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు








## పర్యాటక కేంద్రంగా నర్సాపూర్ అడవీ

నర్సాపూర్‌ప్రాంతం పచ్చని చెట్లతో దట్టమైన అడవులకు ప్రత్యేకం, ఈ అడవీ ప్రాంతంలో అటవీశాఖ అధ్వర్యంలో అందమైన ఆర్బన్ పార్క్ ను ఏర్పాటు చేశారు. హైద్రాబాద్ నగరానికి అతి చేరువలో ఉన్నందున ఈ ఆర్బన్‌పార్క్ సందర్శించడానికి పర్యాటకుల తాకిడి అధికమయ్యింది. దీంతో ఈ ఆర్బన్ పార్క్ ను మరింతగా ఆకట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు చక్కని నిర్మాణాలు చేపడుతున్నారు. పర్యాటకులకు ఎంతో ఆనందాన్ని ఆహ్లాదకరాన్ని అందించే నర్సాపూర్ అడవిలోని ఆర్బన్ పార్క్ పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం ...... హైద్రాబాద్ మెదక్ జాతీయ రహదారి లోని నర్సాపూర్‌అడవీ ప్రాంతంలో ఈ ఆర్బన్ పార్కు ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ రహదారి పై ప్రయాణించే వారు పచ్చని చెట్ల మద్య నుంచి వెళ్తు అనుభూతిని అస్వాదిస్తున్నటువంటి నర్సాపూర్ అడవీ ప్రాంతంలో పర్యాటకుల కు ఎంతోఆహ్లాదాన్ని ఆర్బన్ పార్కు కలిగిస్తుంది. హైద్రాబాద్ నగరానికి అతి చేరువలో ఈ నర్సాపూర్ అడవిలో ఆర్బన్‌పార్కు ఉన్నందున ఈపార్కును చూసేందుకు వివిద ప్రాంతాల నుండి పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. దీంతో పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు ఆర్బన్‌పార్కులో అటవీశాఖ అధికారులుప్రత్యేక ఏర్పాట్లను చేయడం పై దృష్టి సారిస్తున్నారు. నగరానికి అతి సమీపంలో నర్సాపూర్ అడవులు ఉన్నందున పర్యాటకంగా ఈ ప్రాంతం అభివృద్ధి చేస్తె నర్సాపూర్ అడవులకు మంచి పేరు వస్తుందన్న ఉద్దేశ్యంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.





.నర్సాపూర్ అడివిలోని ఆర్బన్ పార్కులో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న వాచ్‌టవర్ దృశ్యం



# వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

## భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న తునికి శ్రీ నల్ల పోచమ్మ



ఆలయంలో కొలువైన శ్రీ నల్ల పోచమ్మ తల్లి మూల విరాట్ విగ్రహం












ఎన్నో యేండ్ల చరిత్ర కల్గి నేటికి భక్తులు కోరిన కోరికలు తీర్చి...భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతూ.... జిల్లాలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరు గాంచింది తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లి. ప్రతి యేట హోళీ పండుగ తర్వాత మూడవ రోజు నుండి జాతర ఉత్సవాలు కొనసాగుతాయి. జాతర ప్రారంభించి నాల్గు రోజుల పాటు ఉత్సవాలను అత్యాంత్య వైభవంగా నిర్వహించ బడుతాయని ఆలయ ఈఓ వి. రంగారావు, మాజీ చైర్మెన్ తాళ్ల గోపాల్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, బండి సాయాగౌడులు పేర్కొన్నారు. గత ఎనిమిది సంవత్సరాల కిందటనే ఈ ఆలయాని స్థానిక మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ప్రత్యేక చోరవ వలన ప్రభుత్వ దేవదాయ, ధర్మదాయ ఆదీనంలోకి వచ్చిందని వారు గుర్తు చేశారు. అంతకు పూర్వం ఈ ఆలయంకు గ్రామస్థులే కమీటీ ను ఏర్పాటు చేసుకోని ఉత్సవాలు నిర్వహించే వారని వారు అన్నారు. కాగా 2024వ సంవత్సరం ఉత్సవాలను ఎంతో వైభవంగా జరిపించినట్లు ఈఓ వి. రంగారావు తెలిపారు. మన రాష్ట్రంలో ఏలాంటి వైరస్ బాధలతో రోగుల జాడ లేక పోయినప్పటికి భక్తులు తమ తమ జాగ్రత్తలతో వాతావారణంకు అనుగుణంగా మెదులుతూ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ఆలయ సిబ్బంది కృషి చేస్తుంది. జాతర ప్రారంభం నాటి నుండి ఉత్సవాలకు గాను అమ్మవారి ఆలయంను రంగు రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, ఆలయానికి విద్యుత్తు దీపాలను అలంకరించుతారు. భక్తులను సాగరంగా స్వాగతం పల్కే మెదక్-హైదరాబాద్ ప్రధాన రోడ్డుపై గల స్వాగత తోరణంకు రంగులు వేసి, విద్యుత్తు దీపాలను అలంకరించి భక్తులు జాతరకు వచ్చేందుకు ఆకర్షితంగా స్వాగత తోరణంను తీర్చిదిద్దుతారు. ఉత్సవాలను తిలకించడానికి తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైతుంటారు, ఈ యేడు సైతం భక్తులు ఆలయానికి ఆధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఈఓ వి. రంగారావు విజ్ఞప్తి చేశారు.

**నాల్గు రోజల పాటు జాతర ఉత్సవాలు:**

తునికి జాతర ఉత్సవాలు నేటి నుండి నాల్గు రోజులు పాటు జరుగుతాయని ఈఓ వి. రంగారావు తెలిపారు. మొదటి రోజున అమ్మవారికి పంచామృతాభిషేకాలతో అభిషేకం చేసి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ధ్వజారోహణము చేయించి, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండ సురేఖల చేతుల మీదుగా ప్రత్యేక పూజలతో లాంఛనంగా జాతర ఉత్సవాలను ప్రారంభించాలని ఆహ్వాన పత్రికలను అందించడం జరుగుతుంది.

12లో

















# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బివిఆర్ఐటి ఇంనీరింగ్ కళాశాల ఒక వరం

**అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బివిఆర్ఐటి కళాశాల**

**నర్సాపూర్ అగస్టు 2. ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర రాజదాని హైద్రాబాద్ నగరానికి అతి చేరువలో ఉన్న నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు తో ఈ ప్రాంతంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విధ్య, ఇంజనీరింగ్ విధ్యను అందిస్తున్నందున బివిఆర్ఐటి కళాశాల వరంగా మారింది. అంతేగాక ఈ కళాశాల అంతర్జాతీయ స్థాయి లో గుర్తింపు పొంది విశ్వవిధ్యాలయందిశగా అడుగులు వేస్తుంది. ఈ ప్రాంత గ్రామీణ విధ్యార్థులకే కాకుండా జంట నగరాలకు చెందిన విద్యార్థులకు, ఇతర జిల్లా విధ్యార్థులకు ఉన్నత విధ్యనుఅందిస్తు వారి ఉజ్వల బవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది. విస్ణు విఆ్యసంస్థ ల అధిపతియైన కెవివిస్ణు రాజు పైతం అధునాతన సౌకర్యాలు కల్పిస్తుఎప్పడికప్పుడు విశేష సహకారం అందిస్తునక్నందున విధ్యార్థ్థలుఅసమాన ప్రతిభ ను చాటుతూ బివిఆర్ఐటి కళాశాలకు మరింత కీర్తా ప్రతిష్టలు తెస్తున్నారు. ఒదులో బాగంగా దేశ విదేశాల్లోవిధ్యార్థులకు ఉద్యోగ ఉపాదీ అవకాశాల్లో నర్సాపూర్ ప్రాంతాన్ని అగ్రగామిగా నిలుపుఏతుండటలంలో ఎలాంటి సంహం లేదు. ఇంత ప్రాధాన్యత సంతరించుకున్న బివిరాజు ఇంజనీరింగ్ కళాశా పై ప్రభాత వార్త ప్రత్యేక కథనం .....1997 సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతానికి చెందిన భూపతి రాజు, వెంకటపతిరాజు లు విధ్యాదానం చేయాలన్న గొప్ప సంకల్పంతో ఉమ్మడి రాష్ట్ర రాజధానిగా ఉన్న హైద్రాబాద్‌కు చేరువలో ఉన్న గ్రామీణ ప్రాంతమైన నర్సాపూర్ ఎంచుకున్నారు. ఇక్కడ ఇం.నీరాంగ్ కళాశాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలోని సామాన్య, మధ్యతరగతి విధ్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు సిద్దమయ్యి ఈ ఆంజనీరింగన కళోవలను నిర్మించారు, ఈ మేరకు బివిఆర్ఐటి ఇంజనీరింగ్ ప్రారంబించేందుకుగానుఅప్పటి కేంద్ర గ్రామీణాబివృద్ధి శాఖ మంత్రి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా ఈకళాశాలను ప్రారంబించడం జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు ఈ విధ్యా సంస్త దినదిఆనబివృద్ధి చెందుతూ జెఎన్‌టియూ లో టాప్‌గా నిలుస్తూ అటానమస్పఒందింది. అంతేగాక జాతీయ స్థాయిలో ర్యాంక్‌లు అథ్ధఇక ప్లేస్‌మెంట్స్‌సాదిస్తు విధ్యార్థుల ఉజ్వల బవిష్యతుత్కఉ బంగారు బాటలు వేస్తుందిదీంతో ఈ ఇంజనీరింగ్ కళావాలలో చదివే విధ్యార్థులకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో అధునాతన సౌకరానయలతో కూడిన బివిఆర్ఐటి కళాశాలకు మొదటప్రాధాన్యత నిస్తుండడంతో ఇక్కడ సీట్ల భర్తీకి విపరీతమైన పోటీ నెతకొంది. అందుకు తగ్గట్టుగానే విధ్యాభోదన చేస్తున్నందునవిధ్యార్థుల జాతీయ అంతరాతీయ స్థాయి పోటీల్లో తమదైన ప్రతిబను కనబరుస్తు నర్సాపూర్ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేస్తుండటం విశేషంగా చెప్పుకోవచ్చు...










## భక్తుల పాలిట కొంగు బంగారంగా

## విరాజిల్లుతున్న తునికి శ్రీ నల్ల పోచమ్మ

(10వ పేజీ తరువాయి)

రెండవ రోజున అగ్ని గుండాలు, బోనాలు, మూడవ రోజున బండ్ల తిరుగుటతో ఆధికారికంగా జాతర ఉత్సవాలు పూర్తి కావాల్సిన, నాల్గవ రోజున పాచి బండ్ల ఊరేగింపులతో జాతర ఉత్సవాల కార్యక్రమం ముగింపు జరిపించడం గ్రామస్థులు ఆనావాయితీగా మారి వస్తుంది.

**తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ చరిత్ర:** 38 యేండ్లు క్రితం తునికి గ్రామం తీవ్ర కరువు కాటకాలతో ప్రజలు ఆల్లాడుతుంటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్న సమయంలో గ్రామానికి చెందిన ఓ మహిళ కళలో అమ్మవారు వచ్చి గ్రామ శివారులోగల శ్రీ రాజరాజేశ్వరీ ఆలయ సమీపంలో తన విగ్రహాం ఉందని, దానిని తీసుకోచ్చి గ్రామంలో పున: ప్రతిష్టాప చేసినచో గ్రామంలో కరువుకాటకాలు ఉండవని చెప్పి నట్లు గ్రామ పెద్దలకు తెలియ చేసింది. గ్రామ స్థులు మహిళ కలలో చెప్పిన ప్రదేశంలోకి వెళ్లి చూడగా, నిజంగానే అమ్మవారి విగ్రహాం కనిపించడంతో సంతోషంగా ఎడ్ల బండిపై విగ్రహాన్ని గ్రామానికి తరలించు చుండగా గ్రామ శివారులోని ఇప్పచెట్టు వద్దకు రాగానే బండి ఎంతకు ముందుకు సాగలేదు. గ్రామస్థులు ఎంత ప్రయత్నం చేసిన, ఫలితం శూన్యంగా మారింది. చెసేది లేక గ్రామస్థులు అమ్మవారిని అక్కనే నెల కొల్పి పూజలు చేశారు. నాటి నుండి నేటి వరకు గ్రామంలో కరువు కాటకాలు లేకుండా పాడి పంటలతో సుఖ:సంతోషాలతో ఉండసాగారు. కాగా అప్పటి గ్రామ పెద్దలు లింగారెడ్డి, బోంతయ్య, నాయబ్‌సాబ్, శివప్పలు ముందుకు వచ్చి నాల్గు బండ్లతో మొదటి సారి జాతర ఉత్సవాలను నిర్వహించారు. కాగా నేడు జిల్లాలోనే రెండవ పెద్ద జాతరగా పేరుగాంచింది.

**ఉత్సవాల్లో బండ్ల ప్రదర్శణకు ప్రత్యేక ఆకర్షణ:** తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ జాతర ఉత్సవాలు నాల్గు బండ్లతో బండ్ల ప్రదర్శన నిర్వహించగా నేడు దాదాపు 60 బండ్ల, ట్రాక్టర్లులతో గుమ్మటాల బండ్లతో ప్రత్యేకంగా బండ్ల ప్రదర్శణ జరుగుతుండగా. ఈ ప్రదర్శణను తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. ఆలయానికి వచ్చిన బండ్ల దూరంను బట్టి వారి బండ్లకు క్రమసంఖ్య కేటాయించి ముందు వరుసలో ఉంచి ఊరేగింపులో నిలబెట్టడం ఆలయ కమిటీ మాజీ సభ్యులు చూస్తుంటారు. ఈ బండ్ల ఊరేగింపులో గుమ్మటాల బండికి ప్రత్యేక ఆకర్షణగా నిల్చుతుంది.




























# వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు






















## మండలంలో మూడు గ్రామాల్లో స్వయంభూ వినాయక ఆలయాలు

### -రేజింతల్, హద్నూర్, చీకూర్తి గ్రామాల్లోని ఆలయాల్లో నిత్య పూజలు

"కార్యం మే సిద్ధిమాయాంతు ప్రసన్నే త్వయిధాతరి! విఘ్నాన్నిరి నాశమాయాంతు సర్వాణి సురనాయక!!" అంటూ ప్రతి శుభకార్యానికి ముందు ప్రతి హైందవుడు తమ పనులకు విఘ్నములు కలుగకుండా చూడాలని గణనాథున్ని వేడుకుంటారు. అరుదుగా ఉండే గజనాథుని ఆలయాలు మండలంలో 3 గ్రామాల్లో స్వయంభూవుగా (రేజింతల్, హద్నూర్, చీకూర్తి) కొలువుదీరి ఉన్నాడు. మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులో223 సంవత్సరాల క్రితం స్వయంభూవుగా ఉదభవించిన శ్రీ సిద్ధి వినాయకుడికి 224వ జయంతోత్సవాలను 2024 జనవరి 12నుంచి 15వ తారీఖు వరకు ఘనంగా జరుపుకున్నారు. శ్రీ పరమహంస పార్వీరాజకా చార్య జగద్గురు శ్రీ శంకరా చార్య కంచి కామకోటి పీఠం ఆధీనంలో కొనసాగుతున్న శ్రీ సిద్దివినాయక ఆలయానికి పలు ప్రత్యేకతలు ఉన్నాయి. ఆలయం లోని విగ్రహం దక్షిణ ముఖానికి ఉం డటం ఒక ప్రత్యేకత అయితే విగ్రహానికి చందన లేపనం చేయడం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఆలయానికి కులమతాలకు అతీతంగా అందరు చేరుకుని దర్శనం చేసుకోవడం ఇక్కడ మరో విశేషం. ఆలయంలోని విగ్రహ పరిమాణం పెరుగుతోందని భక్తులు, అర్చ కులు అంటున్నారు. గతంలో విగ్రహానికి చేయించిన కిరీటం ప్రస్తుతం సరిపోకపోవడమే ఇందుకు ఉదహరించవచ్చు.


ఆలయంలో పూజలందుకుంటున్న స్వయంభూవు సిద్ధివినాయకుడు















## భక్తుల కొంగుబంగారం ఝుర్నా నరసింహస్వామి

-గుహలో 600 మీటర్ల లోన కొలువున్న నరసింహుడు
-నీటిగుండా వెళ్లి తడిబట్టలతోనే దైవదర్శనం
-వేలల్లో గబ్బిలాలు-ఇబ్బందిపడలేదు ఎవ్వరూ
-భక్తులతో కిటకిటలాడే ఝుర్నా ఆలయంలో కమ్మిన నిశబ్దం



ఆలయ గర్బగుడిలోకి ఈ నీటి గుండానే వెళ్లాలి (ఫైల్ ఫోటో)




ఆ ఉగ్రనరసింహుడిని దర్శించుకునాలంటే 6వందల మీటర్ల దూరం (గుహ) వరకు నీటి గుండానే వెళ్లాల్సి ఉంటుంది. 4అడుగుల మేర ఎల్లవేళలా ప్రవహించే ఆ నీటిలో మునకలేస్తూ, నరిసింహుడిని స్మరిస్తూ భక్తిప్రపత్తులతో భక్తులు దైవదర్శనానికి వెళుతూ ఉంటారు. మన ఇండ్ల లో, ఇంటి ఆవరణలో ఒక గబ్బలాన్ని చూస్తూనే భయంతో గంతులు వేయడం చూస్తూ ఉంటాం, కాని ఈ గుహలోని గోడలపై వందల సంఖ్యలో గబ్బిలాలు వేలాడుతూ ఉంటాయి. వందల ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయంలో దర్శనానికి వెళ్లే భక్తులు ఏ ఒక్కరూ గబ్బిలా లతో ఇబ్బందులు, అవస్థలు పడ్డ దాఖలాలు కాని, నీటి విషసర్పాలు కానరావడం కాని జరగలేదంటే ఈ ఉగ్రనరసింహున్ని కృప భక్తులపై ఏ మేర ఉందో ప్రత్యే కంగా చెప్పాల్సిన పనిలేదు.

**ఆలయ చరిత్ర**...న్యాల్‌కల్ మండలానికి సరిహద్దున గల కర్ణాటలోని బీదర్ పట్టణంలోని లక్ష్మినరసింహ ఆలయ చరిత్రను పరిశీలిస్తే...సత్ యుగంలో దండకారణ్యంగా పిలువబడే ఆ ప్రాంతంలో ఝురాసురుడనే రాక్షసుడు (శివభక్తుడు) శివారాదనకై భూమి నుంచి 2వందల ఫీట్ల లోతులో ఓ ప్రత్యేక గుహను త్రివ్వించుకుని అందులో శివలాంగాన్ని ప్రతిష్టించి అనునిత్యం ప్రత్యేకంగా శివారాధన చేసేవాడు. ఝురాసురుడు శివభక్తుడైనా స్వాభావ రీత్య రాక్షసుడైనందున హరి భక్తులను అనునిత్యం అవస్థలకు గురిచేస్తూ నానా ఇబ్బందులు సృష్టిస్తూ ఉండేవాడు. తన భక్తుల విన్నపం, కోరిక మేరకు ఈ గుహలోకి నరిసింహుడు ఉగ్రరూపం ధరించి ఝురాసుడితో యుద్ధం చేస్తూ అతన్ని వధించే తరుణంలో అతని శివభక్తికి ముగ్ధుడై ఓ వరాన్ని కోరుకోమని నరసింహుడు అనుగ్రహించాడు. అప్పుడు ఝురాసురుడు ఇలా కోరుకో సాగాడు..."ఉగ్రరూపాన్ని వదిలి శాంతి రూపంలో ఇక్కడే కొలువై ఉండాలని, నీ నామం కాంటే ముందు తన నామం ఉండాలని, ఇక క్కడికి వచ్చే వారు తన పేరును ముందుగా తలచుకోవాలని ఆ రాక్షసుడు వేడుకోగా కరుణామయుడైన నరసింహుడు అందుకు సమ్మతించిన అప్పటికప్పుడు అక్కడ ఝురా (నీరు)న వదిలి ఈ గుహ నిండా నిండేలా చేశాడు. నాటి నుంచి ఆలయానికి ఝురా నర్సింహుడుగా నామకారణం కాగా రాను రాను ఝుర్నా నర్సింహాగా పేరు స్థిరపడింది. దర్శనానికి వచ్చే భక్తులు ముందు ఝురా (నాటిని) తాకుతూ నీటిలో నుంచి సుమారు 6వందల అడుగులు వేస్తూ దర్శనానికి వెళ్లాల్సి ఉంటుంది. 7 మూలమలుపులు గల ఈ గుహలో ప్రయాణం (దర్శనానికి) తీయని అనుభూతిని కల్గించడంతో పాటు బహుసరదాగా ఉంటుంది. రాక్షసుడి కోరిక మేరకే ఎల్లకాలం అక్కడ నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. ఈ నీటి గుండా వెళ్లి శాంతిస్వరూపుడైన నరసింహుడిని, అక్కడే ఝురాసురుడితో ప్రతిష్టించిన శివలింగాన్ని భక్తులు పూజిస్తూ ఉంటారు. శనివారం భక్తుల దర్శనాలతో ఆలయం కిటకిటలాడింది. ఈ ఆలయానికి అనునిత్యం ఆయా రాష్ట్రాల నుంచి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక) భక్తులు వచ్చి దైవదర్శనం చేసుకుంటూ ఉంటారు. కొత్తగా వివాహమైన జంట విధిగా ఆలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. అనునిత్యం వేల సంఖ్యలో భక్తులు వచ్చే ఈ ఆలయంలో

నిత్యాన్నదానం, నిత్యం ప్రసాద వితరణ లాంటి కార్యక్రమాలు లేకపోవడం పట్ల భక్తులు నిరుత్సాహంగా ఉన్నారని చెప్పవచ్చు.
















# సకల దేవతా స్వరూపం "గోమాత" ఆవు

## -గోమాతను పూజిస్తే సర్వం శుభాలే



"సృష్ఠి స్థితి వినాశానాం! కర్రై మాత్రే నమోనమ: యాత్వం రసమయై! రూప్యాయయానా భూతలమ్!! అంటూ అనునిత్యం ఉదయాన్నే గోవును పూజించి తమ దినచర్యను ప్రారంభించుకుంటే శుభాలు కలుగుతాయనడంలో అతిశయోక్తి ఉండదని పురాణాలను పరిశీలిస్తే అవగతమవుతుంది. భారతీయ హిందువులు అవును గోమాతగా పిలుస్తుంటారు. గోవుపై 'ప్రభాతవార్త' అందిస్తున్న ప్రత్యేక కథనం...గోవు పవిత్రతకు, శుభాలకు చిహ్నం అని చెప్పవచ్చు. జగన్మాత 'శ్రీ ఆది పరాశక్తి' అయిన "శ్రీ లలితాంబికా దేవి" యొక్క 1000 నామాలలో (శ్రీ లలితా సహస్ర నామా స్తోత్రంలో) "గోమాత" అనే పేరు ఒకటి, అంటే గోమాత సాక్షాత్తూ పరదేవతయే అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

**ఆవులో ముక్కోటి దేవతలు-పూజిస్తే శుభాలు...**

గో పూజకు శాస్త్రాల్లో పలు ప్రాముఖ్యతలు వివరించబడ్డాయి. శాస్త్రాలను పరిశీలిస్తే...గోక్షీరంలో(ఆవుపాలు) చతుస్స ముద్రాలుంటాయి. పరమశివుడు ఆవు నుదుటి భాగంలో కొలువై ఉన్నందున అక్కడ శివఅష్టోత్తరం, సహస్రనామాలు పఠిస్తూ, బిళ్వదళాలతో పూజిస్తే సాక్ష్యాత్తు కాశీ విశ్వేశ్వరుడిని పూజించిన ఫలితం దక్కుతుంది. మూడు కోట్ల 50 లక్షల తీర్థాలు గల కొమ్ముల చివరి భాగంపై చల్లిన నీటిని సేవస్తే త్రివేణి సంగమంలోని నీటిని శిరస్సుపై చల్లుకున్న పుణ్యం దక్కుతుంది. సుబ్రహ్మణ్యస్వామి కొలువుండే గోవు నాసికను పూజిస్తే సంతాన నష్టం కలగదు. ఆవు చెవి వద్ద అశ్వినీ దేవతలు (స్వర్గలోక డాక్టర్లు) ఉంటారు కనుక అక్కడ పూజిస్తే సమస్త రోగాల నుంచి విముక్తి పొందుతారు. కన్నుల వద్ద సూర్య, చంద్రలు ఉండటంతో అక్కడ పూజిస్తే అజ్ఞానమనే చీకటి నశించి జ్ఞానకాంతి కలగడంతో పాటు సకల సంపదలు చేకూరుతాయి. నాలికపై వరుణ దేవుడు ఉంటాడు, కాబట్టి అక్కడ పూజిస్తే శీఘ్ర సంతతి కలుగుతుంది. ఆవు సంకరంలో ఉన్న సరస్వతీ దేవిని పూజిస్తే విద్యాప్రాప్తి కలుగుతుంది. ఆవు చెక్కిళ్లలో కుడి వైపున యము డు, ఎడమ వైపున ధర్మదేవతలు ఉంటారు కాబట్టి అక్కడ పూజిస్తే యమబాధలుండవు, పుణ్యలోక ప్రాప్తి కలుగుతుంది. పెదవుల్లో ప్రాత సంధ్యాది దేవతలు నివశిస్తారు కానుక అక్కడ పూజిస్తే పాపాలు నశిస్తాయి. ఇంద్రుడు నివాసం ఉండే కంఠాన్ని పూజిస్తే ఇంద్రియ పాటవాలు, సంతానం కలుగుతుంది. పొదుగులో నాలుగు పురషర్థాలు ఉంటాయి కనుక అక్కడ పూజిస్తే ధర్మార్థం, కామమోక్షాలు కలుగుతాయి. గిట్టల చివర 'నాగదేవలు' నాట్యం చేస్తూ ఉంటాయి కనుక అక్కడ పూజిస్తే నాగలోక ప్రాప్తి అభించడంతో పాటు భూలోకంలో నాగపాముల భయం ఉండదు. గిట్టల్లో గంధర్వులు ఉండటంతో అక్కడ పూజలు చేస్తే గంధర్వలోక ప్రాప్తి కలుగుతుంది. గిట్టల పక్కన అప్సరసలు ఉండటంతో పూజిస్తే సఖ్యత, సౌంధర్యం పొందుతారు. శనిదోశం ఉన్నవారు, గ్రహచారం బాగాలేని వారు పెళ్లికాని వారు గోస్త్రోత్రం చదవితే సతఫలితాలు పొందుతారు. శనిదోశం ఉన్న వారు ప్రతి శనివారం నల్లని ఆవుకు తవుడు, పచ్చని గడ్డి సమర్పించి 9 ప్రదక్షిణలు చేసుకుంటే శని బాధలు తగ్గుతాయి. కుజదోశం వల్ల వివాహంలో ఆటంకాలు, ఆలస్యం అయ్యేవారు ప్రతి మంగళవారం కందులు (తొగాళ్లు) నానబెట్టి ఎర్రని ఆవుకు 9 వారాల పాటు తినిపిస్తే సత్ఫలితాలు పొందడం తథ్యమని పురాణాలు ఘోషిస్తున్నాయి. అంటే ఆవులోని ప్రతి భాగంలో దేవుడు కొలువై ఉన్నందున ఆవును భక్తిశ్రద్ధలతో పూజిస్తే శుభాలు కలుగుతాయని చెప్పడంలో అతిశయోక్తి లేదని చెప్పవచ్చు.






## వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

## భక్తులకు కొంగు బంగారం కొప్పోల్ ఉమా మహేశ్వరుడు

### -స్వయంభు లింగంగా విరాజిల్లుతున్న దేవాలయం

పెద్దశంకరంపేట మండల పరిధిలోని కొప్పోల్ ఉమా సంగమేశ్వరుడు భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగు బంగారంగా ప్రసిద్ధి చెందింది. పెద్ధశంకరంపేట మండల కేంద్రం నుండి సుమారు 10 కి.మీ దూరంలో నిజాంసాగర్ బ్యాక్ వాటర్‌ను ఆనుకుని ఈ దేవాలయం వెలసింది. ఈ దేవాలయంలోని శివలింగం స్వయంభు లింగంగా ప్రసిద్ధి చెందింది. క్రీ.శ. 1341 సంవత్సరంలో ఈ దేవాలయాన్ని అప్పటి సంస్థానాధీశులు రాజు రాంచంద్రారెడ్డి వంవస్థులు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు పూర్వీకులు చెబుతుంటారు. అప్పటి నుండి కోరిన కోరికలు తీరేన ఉమా సంగామేశ్వరుడు ఇక్కడ కొలువై పూజలందుకుంటున్నాడు.

### ఆలయ చరిత్ర...

పూర్వకాలంలో కొప్పోల్ పరిసరాలు దోమకొండ సంస్థానాధీశులైన రాంచంద్రారెడ్డి వర్గీయుల ఆధీనంలో ఉంది. వారి పాలేరు ఒక రోజుల నాగలి పట్టి పొలాన్ని దున్నతుండగా ఒక చోట లింగాకారంలో ఉన్న శిల అతనికి లభించింది. దీంతో ఆ రైతు ఆ శిలను పొలం గట్టుపై ఉంచి వ్యవసాయ పనులను పూర్తి చేసుకుని ఇంటికి వెళ్లిపోయాడు. తిరిగి మరుసటి రోజు అతను పొలంలోకి వచ్చి చూసినప్పుడు ఆ శిల పూర్వపు స్థలంలోనే ఉండటంతో ఈ విషయాన్ని ఆయన తన యజామానికి తెలియజేశాడు. దీనిక తోడు ఆ సంస్థానాధీశునికి నిద్రలో ఉండగా సంగమేశ్వరుడు కలలో కనిపించి శిల దొరికిన చోటు దేవాలయాన్ని నిర్మిస్తే ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉంటుందని చెప్పడంతో ఆయన దేవాలయ నిర్మాణానికి సిద్ధమయ్యారు. అప్పటి నుండి భక్తులు కోరిన కోరికలు తీర్చే ఉమా సంగమేశ్వరుడిని అవతరించాడు.

**కాశీబుగ్గ...**వర్షాలు సమృద్ధిగా కురిస్తే కొప్పోల్‌లోని గర్భగుడిలోకి పాతాళగంగ వస్తుందని ప్రతీతి. శ్రావణ మాసంలో ఒక రోజు లింగోద్భవ కాలంలో స్వామి గర్భగుడి అంతా జలమయం అవుతుంది. ఈ నీరు ఎక్కడి నుండి వస్తుందో, ఎలా వస్తుందో ఎవరూ తెలుసుకోలేకపోయారు. దీనినే భక్తులు కాశీబుగ్గగా వ్యవహరిస్తారు.















# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



యోగా అబ్యాసంలోలో ఆసనాలను చేస్తున్న యోగా సాదకులు

ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు యోగ చేయడంతో నే ఆరోగ్యం బాగుంటుంది ఈ మేరకు ప్రతి నిత్యం ప్రతి ఒక్కరు యోగ చేయడం అబ్యాసం చేసుకోవాలని యోగా గురువులు చెబుతున్నారు.  ఈమేరకు యోగాబ్యాసంలో ముఖ్యంగా సూక్ష్వ్యాయామాలు, ప్రాణాయామం, ఆసనాలు, సూర్యనమస్కారాలు, ధ్యానం వంటి క్రియలు ఉంటాయి కాగా సూక్ష్వ్యాయామాలు చేసిన అనంతరం అసనాలు  దండాసన్, అర్ధపశ్చిమోత్తాసన్, పశ్చిమోత్తాసన్,ఉత్తాన పాదాసన్, శలబాసన్, మర్కటాసన్, సర్వాంగాసన్, భుజంగాసన్,అర్ధమత్యేంద్రాసన్, వక్రాసన్, పాదహస్తాసన్, హలాసన్, ధనురాసన్, నౌకాసన్, పుష్పకాసన్, మత్యాసన్, వృక్షాసన్ వంటి ఆసనాలను మనం ప్రతి నిత్యం చేయ వల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ ఆసనాల చేసిన అనంతరం ప్రాణాయామం చేయాల్సి ఉంటుంది. ఈప్రాణాయామంలో 14 విదాల క్రియలుంటాయి అవి క్లీనింగ్, సూర్యనాడి, చంద్రనాడి ప్రాణాయామం మొదటగా చేయాలి అనంతరం నాడి మండల ప్రాణాయామం,ఆకాష భస్త్రిక, బస్త్రిక ప్రాణాయామం,కపాలబాతి ప్రాణాయామం, అన్‌లోమ విలోమ ప్రాణాయామం, భ్రామరీ ప్రాణాయామం, ఉద్గీత్ ప్రాణాయామం అనగా ఓంకార శబ్దంతో ముగింపు చేస్తారు. అంతేగాక సూర్యనమస్కారాలు ప్రతి నిత్యం చేయడం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు అన్ని అవయవాలకు ప్రాణశక్తి లబిస్తుంది.కాగా ఈ యోగా సాధనలో చివరగా ధ్యానంతో ముగిస్తారు. ఈ ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది మనిషికి ఎటువంటి ఒత్తిడి లేకుండా ఉంటుందని యోగా గురువులు తెలియజేశారు.










వార్తకు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 28వవార్షికోత్సవం
జరుపుకుంటున్న
శుభ సందర్భంగా
పత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి మా
హృదయపూర్వక
శుభాకాంక్షలు
శుభాకాంక్షలతో....
వార్త
28 YEARS CELEBRATIONS
1996 - 2024
తెల్లాపూర్ మున్సిపాలిటీ
మిత్రులు, శ్రేయోభిలాషులు


వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


వార్తకు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు వార్త
తెలుగు జాతీయ దినపత్రిక వార్త 28వ
వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా
పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు
శుభాకాంక్షలతో....
28 YEARS CELEBRATIONS
1996 - 2024
గీత పారిశ్రామిక సహకారసంఘం, సదాశివపేట్
నెంబర్. 1 సొసైటి


వార్తకు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
28 YEARS CELEBRATIONS
1996 - 2024
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త 28వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న
సందర్భంగా పత్రిక
యాజమాన్యానికి,
సిబ్బందికి శుభాకాంక్షలు
With Best Compliments From
IR CONSTRUCTIONS
Sadashivpet


వార్తకు 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త 28వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న
సందర్భంగా పత్రిక
యాజమాన్యానికి,
సిబ్బందికి శుభాకాంక్షలు
28 YEARS CELEBRATIONS
1996 - 2024
కె.ప్రవీణ్ కుమార్ కురుమ
కురుమ సంఘం యువత అధ్యక్షులు,
సంగారెడ్డి జిల్లా


వార్తకు 28వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త
తెలుగు జాతీయ దినపత్రిక వార్త 28వ
వార్షికోత్సవం జరుపుకుంటున్న
సందర్భంగా పత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి శుభాకాంక్షలు
28 YEARS CELEBRATIONS
1996 - 2024
శ్రీ టి.హరీష్ రావు
మాజీ మంత్రివర్యులు
ఆత్మకూర్ నాగేష్ BE, MBA (UK)
బి.ఆర్.ఎస్.రాష్ట్ర నాయకులు (సంగారెడ్డి నియోజకవర్గం)
website: AthmakurNagesh.com
Ph.No.9696831000






























# మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దుల్లో ఖేడ్ నియోజకవర్గం

## బహు భాషా శీలి ఖేడ్ ప్రత్యేకత

మహారాష్టా కర్ణాటక సరిహద్దుల్లో నారాయణఖేడ్ నియోజకవర్గం ఉండటం బహుభాషా శీలికి ఖేడ్ ప్రత్యేకత అని చెప్పవచ్చును. ఈ ఖేడ్ నియోజకవర్గంలో విభిన్న జాతులతో పాటు విభిన్న కూలాల వారు ఉండటంతో ఈ నియోజకవర్గం ప్రత్యేకం అని చెప్పవచ్చును. నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలానికి తెలంగాణ రాష్టాం సరిహద్దు ఉండటంతో పాటు పక్కన జమహారాష్టా సరిహద్దు ప్రారంభమవుతుంది. అదే విధంగా ఉమ్మడి మనూరు మండలంలోని నాగల్‌గిద్దా, మనూరు మండలాలు మరో పక్క కర్ణాటక రాష్టం సరిహద్దులు ఉన్నాయి. ఇక్కడ అత్యధికంగా గిరిజన తండాలు 215 గిరిజన తండాలు ఉన్నాయి. ఇక్కడ అత్యధికంగా మనూరు , నాగల్‌గిద్దా, మండలం లో లింగాయత్‌లు, గిరిజనులు, ఎక్కువ శాతం ఉండటం వల్ల ఈ ప్రాంతం లో భాషాలు కన్నడ, హిందీ, మరాఠీ, లంబాడీ, తెలుగు భాషాలు కూడా మాట్లాడుతుంటారు. అత్యధిక శాతం ప్రజలు పక్క రాష్టాలైన బీదర్‌లో ఇక్కడి ప్రజలు స్థిరపడ్డారు. అదే విధంగా తమ పొలాల్లో పండిన పంటలు కూడా బీదర్ మార్కెట్‌కు తీసుకెళుతుంటారు. అదే విధంగా కంగ్టి మండలం గుండా మహారాష్ట, కర్ణాటక ఒక పక్క ఉండటం వల్ల ఈ ప్రాంతానికి త్రివేణి సంగమం అని కూడా పిలుస్తుంటారు. కాగా ఈ ప్రాంతంలో అత్యధిక శాతం వర్షాధార పంటలపై ఆధారపడి ప్రజలు జీవనం సాగిస్తున్నారు. ఈనారాయణఖేడ్ న ప్రాంతం బీదర్ జిల్లాలో ఉండేది. కాగా కొన్ని పరిస్థితుల వల్ల పునర్వీభన సందర్భంగా నారాయణఖేడ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మెదక్ జిల్లాలో ఖేడ్ నియోజకవర్గంగా ఆవిర్భవించింది. కాగా అనంతరం తెలంగాలో సంగారెడ్డి జిల్లాలో ఖేడ్ నియోజకవర్గం ఉంది.

20లో

# వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
















## మహరాష్ట్ర కర్ణాటక సరిహద్దుల్లో ఖేడ్ నియోజకవర్గం

(19వ పేజీ తరువాయి)

ఈ ప్రాంతంలో రెడ్డిలలతో పాటు అన్ని కూలాల వారు కూడా అత్యధికంగా ఉన్నారు. ఖేడ్ నియోజకవర్గంలో అన్ని జాతి, కూలాల వారు ఉండటం వల్ల ఖేడ్ నియోజకవర్గానికి బహుభాష శీలి ఖేడ్ ప్రత్యేకత అని చెప్పవచ్చు. అదే విధంగా మంజీరా నది తెలంగాణ రా ష్టంలో మనూరు ఉమ్మడి మండలంలోని గౌడ్‌గామ్ జనవాడ వద్ద తొలి పరవళ్లు తొక్కుతూ సుమారు 45 కిలో మీటర్ల మేర ప్రవహిస్తుంది. ఈ యొక్క మంజీరా నది మహరాష్టలో ప్రారంభమై కర్ణాటక మీదుగా ప్రవహిస్తు మేతుకు సీమలోని సంగారెడ్డి జిల్లాలోని మనూరు ఉమ్మడి మండలాల్లోని కారాముంగి, షా పూర్, మోర్గి, గూ డురు, తోర్నాలన, అతిమ్యాల్, ఎన్. జి. హుక్రానా, బాదల్ గామ్, పుల్‌కుర్తి, బెల్లాపూర్, మొగ్దుంపూర్, బోరంచ, ధన్వార్, ఉసిరికపల్లి, రాయిపల్లి వద్ద కలిసి ఖేడ్ నియోజకవ ర్గంలో సుమారు 45 కిలోమీటర్లు ప్ర వహిస్తుంది. అదే ఉ మ్మడి మెదక్ జిల్లా లో సుమారు 96 కిలోమీటర్లు మం జీరా నది ప్రవహిస్తుంది.



















# వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు










## భక్తుల కోంగు బంగారం బోరంచ నల్ల పోచమ్మ తల్లి

భక్తుల కోంగు బంగారం. బోరంచ నల్ల పోచమ్మ తల్లిఅని చెప్పవచ్చు. ఈ యోక్క ఆలయం సంగారెడ్డి జిల్లాలోని మనూరు మండలంలోని బోరంచ గ్రామ శివారులో ఆలయం ఉంది. ఈ ఆలయంలో మంజీరా నది ఒడ్డున ఆలయంలో నల్ల పోచమ్మ తల్లి భక్తులకు దర్శనమిస్తుంటారు. అమ్మ వారిని దర్శించుకునేందుకు తెలంగాణ లోని హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తుంటారు. అదే విధంగా కర్ణాటక మహరాష్టాలోని ముంబాయి, పుణే, తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్లలో తరలివచ్చి నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకుంటారు. ఈ యొక్క ఆలయం గతంలో పూజరుల ఆధీనంలో ఉండేది. కాగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన ఆనంతరం ఈ ఆలయం ఎండోమేంట్ ఆధీనంలోకి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ యొక్క నల్ల పోచమ్మ తల్లి జాతర ఉత్స వాలు ప్రతి సంవత్స రం ప్రతి గురువారం ఏప్రిల్ చివరి ప్రారంభమై సుమారు ఏడు వారాల పాటు జాతర ఉత్స వాలు కొనసాగుతాయి. గురువారం తోపాటు ఆదివారం, మంగళవారం కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకుంటారు. ఈ ఆలయం బోరంచ గ్రామ శివారులోని మంజీరా నది ఒడ్డున దేవాలయం ఉంది. ఈ ఆలయ ప్రాంగణంలో గుండం కూడా ఉంది. దీనికి తోడు మంజీరా నది దగ్గర ఉండటం వల్ల భక్తులు కొందరు గుండంతో పాటు మంజీరా నదిలో కూడా పుణ్య స్నా నాలు చేస్తుంటారు. అదే విధంగా ఆలయం దగ్గర్లనే మంజీరా నది ఒడ్డున సంగమేశ్వర దేవాలయంతో పాటు సంబశివుని ఆలయం కూడా కలిగి ఉన్నాయి. ఇక్కడికి వచ్చిన భక్తులు నల్లపోచమ్మతో పాటు సంగమేశ్వర ఆలయం సంభశివుని ఆలయాన్ని కూడా దర్శించుకుంటారు. అదే విధంగా ఖేడ్ నియోజకవర్గంకు వచ్చిన ఉన్నతాధికారులలతో పాటు మంత్రులు ప్రజా ప్రతినిధులు నల్ల పోచమ్మ తల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.










ఈ మొక్క బోరంచ బుడికి వెళ్లాలంటే నారాయణఖేడ్ నుంచి లింగంపల్లి మీదుగా సుమారు 15 కిలోమీటర్లు బోరంచ దేవాలయంకు చేరుకోవచ్చు. అదే విధంగా మండల కేంద్రం మనూరు నుంచి మాయికోడు మీదుగా 8 కిలోమీటర్లు దూరంలో వెళితే బోరంచ నల్ల పోచమ్మ తల్లికి చేరుకోవచ్చు. ఇక్కడికి వచ్చిన భక్తులు అమ్మవారికి మొక్కకుంటే తమ కొరికలు తీరుతా యని భక్తుల నమ్మ కం. ప్రతి సంవత్స రం నిర్వహించే జాతర ఉత్స వాల కోసం గ్రామ స్థులతో పాటు ఎండోమేంట్ అధికారులు కూడా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తుంటారు. కా గా ప్రతి సంవత్స రం భక్తులు జాతర ఉత్స వాల కోసం ప్రతి గురువారం వివి ధ ప్రాంతాల నుంచి తరలి రావడంతో ఈ ఆలయ ప్రాంగణం, జన సంద్రంగా కనిపిస్తుంది.


















# దౌల్తాబాద్‌లో కొలువుదీరిన స్పటికలింగేశ్వరుడు

మహాదేవుడు, పరమశివుడు స్పటిక లింగరూపంలో హత్నూర మండలం దౌల్తాబాద్‌లో కొలువుదీరాడు. గ్రామ పెద్దలు, ఆలయకమీటి నిర్వాహకులు కృషి ఫలితంగా ప్రతి ఏటా వార్షిక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.సుమారు పది సంవత్సరాల క్రితం, ఆలయాన్ని దాదాపు 40లక్షల వ్యయంతో నిర్మించినట్లు శ్రీశంభోమహాదేవాలయ(శ్రీభవాని స్పటికలింగేశ్వరస్వామి దేవాలయం) కార్యనిర్వాహక కమిటీ తెలిపింది. గతంలో పురాతన ఆలయంలో రాతి లింగం ఉండగా ఆలయాన్ని నూతనంగా నిర్మించి స్పటికలింగాన్ని ప్రతిష్ఠించినట్లు పూజారులు తెలిపారు. స్పటికలింగాన్ని గుజరాత్ రాష్ట్రంలో 2.31లక్షల వ్యయంతో రూపుదిద్దినట్లు తెలిపారు. కాగా జనవరి నెలలో 28 నుండి 30 వరకు ఉత్సవాలు నిర్వహించి ప్రతిష్ఠించారు. కాగా పంచభూతాల్లో ఒకటైన శ్రీకాళహస్తిలో మొదట, హైదరాబాద్ నాగోల్, కర్మన్‌ఘాట్, మెదక్ జిల్లాలోని తొగిటలలో మాత్రమే స్పటికలింగాలుండగా వీటన్నింటికంటే పెద్దగా దౌల్తాబాద్‌లో ప్రతిష్ఠించిన స్పటికలింగం 27అంగుళాల ఎత్తు ఉన్నట్లు తెలిపారు. ఇంతటి మహిమాన్వితమైన ఆలయాన్ని దర్శించాలంటే నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ నుండి సంగారెడ్డి బస్సుల్లో వెళ్లవచ్చు అంతేగాక స్థానికంగా ఆటోలు సైతం అధిక సంఖ్యలో ఉంటాయి. సంగారెడ్డి, పటాన్చెరు, జోగిపేట లాంటి పట్టణాల నుండి సైతం నేరుగా బస్సు, ఆటోల సౌకర్యం ఉంది. ప్రతిష్టాపన అనంతరం ప్రతి సంవత్సరం జరిగే వార్షికోత్సవాలకు ,ప్రతిఏటా భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోంది.ఆలయ కమీటి సభ్యులు కూడ భక్తులకు ఆవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నారు.

**స్పటికలింగ చరిత్ర :** లింగం అంటే శివలింగం అని అందరికి తెలిసిందే. లింగారాధన ప్రాముఖ్యతను శ్రీమహావిష్ణువే స్వయంగా దేవతలందరికి తెలపగా సూర్యుడు వజ్రలింగం, ఇంద్రుడు పద్మరాగమణిలింగం, కుబేరుడు బంగారు లింగం వారివారి శక్త్యానుసారం సేవించినట్లు పురాణాల ద్వారాతెలుస్తుంది. అయితే అన్ని లింగాల్లోకెల్లా స్పటికలింగం ప్రాధాన్యతను ప్రత్యేకించి చెప్పుకోవాల్సిందే. అంతేగాక లక్ష్మీదేవి సైతం స్పటికలింగాన్ని ఆరాధించినట్లు శివపురాణంలోని రుద్రసంహితలో ఉంది. ఇంతటి ప్రశస్తమైన లింగాన్ని ఇక్కడ నెలకొల్పడం విశేషం కాగా మనమూ ఓ సారి ఆ లింగాన్ని దర్శించి తరిద్దాం.







# వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

## మండలం ఖరీఫ్ పంటల మీదనే ఆధార పడి జీవిస్తారు

నాగల్‌గిద్దా మండలం కర్ణాటక సరిహద్దు మండలం, ఇక్కడి నుంచి బీదర్‌కు 25 కిలోమీటర్ల దూరం ఉంటుంది. కొత మంది వ్యాపారులు రోజు పోతుంటారు. అభివృద్ధికి అమడ దూరంలో ఉంది. ఇక్కడ ఖరీఫ్ పంటల మీదనే ఆధారపడి జీవిస్తారు. రాళ్లలో రత్నల పంటగానే పండిస్తారు. గ్రామాల్లో గాని పంట పొలాల్లో ఎక్కడ చూసినా రాళ్లు ఉంటాయి. పంటలు మాత్రం అంతంత మాత్రమే పండిస్తారు. మండల పక్కనే మంజీరా నది ప్రవహిస్తుంది. కర్ణాటక మహారాష్టాలోని పాలకొండలో పుట్టిన మంజీరా నది నాగల్‌గిద్దా మండలం గోందేగామ్ జన్‌వాడ, కారాముంగి, మనూరు మండలం మీదుగా సింగూరు నుంచి నిజాంసాగర్ లో చేరుతాయి. మండలం మీదుగానే ప్రవహిస్తున్న మండలంకు మాత్రం ఉపయోగం లేదు. అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న విధంగా ఉంది. ఎన్ని గ్రామాలు దాటి పెల్లి ప్రతి రోజు పుట్టిపైనే ప్రవహిస్తుంటారు. గతంలో కారాంముంగి గ్రామానికి చెందిన ఒకే కుటుంబం నుంచి ఐదుగురు మంది పుట్టి మునిగిపోయింది. అనేక మంది ఎక్కడ నుంచి కర్ణాట, మహారాష్టా , తెలంగాణలోని నిజాంబాద్, సిరిసిల్ల, కోరుట్ల, మెట్‌పల్లి, హైదారబాద్ ప్రాంతాల్లోకి వెళ్లి జీవిస్తున్నారు. ఇక్కడ ఇలంటి నీటి వనరులు లేక వలస వెళ్లక తప్పడం లేదు. ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత గిరిజనులతో పాటు మరి కొందరు చెరకు నరకడానికి వెళ్లి ఉగాది తర్వాత వస్తారు. పొలంలో దున్నుకోసి సాగు సిద్ధం చేసుకుంటారు. తెరాస ప్రభుత్వం తోనే అభవృద్ధి మనూరు మండలం నుంచి విడిపోయి కొన్ని గ్రామపంచాయతీలతో నూతన మండలం నాగల్‌గిద్ద ఏర్పాడటంతో 31 పంచాయతీలు నూతనంగా ఏర్పాడ్డయి. ఈ గ్రామంలో తెరాస ప్రభుతవనం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామ పంచాయతీ భవనాలు, వైకుంట ధామాలు, డంపింగ్ యార్డులు, పల్లె పగ్రతిలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా గాగ్రమంలో పచ్చని మొక్కలతో కళకళలాడుతున్నాయి. నాగల్‌గిద్దా మండలంలో విస్తీర్ణం 270 చమి. ఉంది. 2001 జనాభా ప్రకారం 50వేల మంది ఉన్నారు. కరీఫ్ పంటలు 35500 పంటల సాగు ఉంది. మండల వ్యవసాయా అధికారి వెంకటేశం తెలిపిన్నప్రకారం పత్తి 14958, సోయా 7292, మినుము 948, పెసర 3574, కందలు 6523 ఎకరాలు సాగు చేస్తున్నారు. ప్యాక్టరీని ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి: కుషల్‌రావు పాటిల్ గౌడ్‌గామ్ జనవాడ: మండలంలో సారవంతమైన భూములు ఎక్కడ లేదు. ఎక్కడ చూసిన రాళ్ల రప్పలతో భూములు ఉన్నవి. ఎకరాల కొద్దీ భూములు ఉన్నవి భూములు ఉన్న పూట గడవడమే గగనం. మండలంలో ఒక చిన్న అగ్గి పెట్టే ఫ్యాక్టరీ కూడా లేక పోవడం గమనార్హం.






# వార్త 28వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



## సేవారత్న పురస్కారం అందుకున్న ఎన్‌సి. సంతోష్



**గజ్వేల్, ఆగస్టు 7 (ప్రభాతవార్త):** క్రీడా రంగంలో, సామాజిక రంగంలో విశిష్ట సేవలు చేసిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, ఐవిఎఫ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎన్‌సి. సంతోష్‌కు బుధవారం ఎస్‌పిఎల్ మరియు ఎస్‌జెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని త్యాగరాజు జ్ఞానసభలో ప్రముఖ కళాకారుడు ఏపూరి సోమన్న మరియు ఉన్నత న్యాయస్థానం న్యాయవాది భాస్కర్‌ల చేతులమీదుగా సేవారత్న పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌సి.సంతోష్ మాట్లాడుతూ సేవారత్న పురస్కారం రావడం సంతోషంగా ఉందన్నారు. పురస్కారం అందించిన ఎస్‌పిఎల్, ఎస్‌జెఆర్ ఫౌండేషన్ బాధ్యులు లక్ష్మిప్రసన్న, సామ శ్రీధర్, వెంకట్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.




## తెల్లాపూర్‌లో అడిషనల్ కలెక్టర్ పర్యటన



**రామచంద్రాపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బై ఫెయిర్ రోడ్డులో కొనసాగు తున్న మరమ్మత్తు పనులను చంద్రశేఖర్ పరిశీలించారు. తెల్లాపూర్‌లోని మేళ చెరువును సందర్శించారు. చెరువు వద్ద జరుగుతున్న పరిశుభ్రం పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ గారి రమణ, ఏఈ సాయి మౌనిక తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్

## 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేయండి

### ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

**మెదక్ అర్బన్, ఆగస్టు7 ప్రభాతవార్త:** సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే సైబర్‌క్రైమ్.జీవోవీ.ఇన్ నందు రిపోర్ట్ చేయాలని, 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి సూచించారు. బుధవారం మెదక్ పట్టణంలోని టీఎంఆర్ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ సుభాష్‌చంద్రబోస్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలు, షీ టీమ్స్‌పై చైతన్యపరిచేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకూ పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలన్నారు. మహిళలకు, విద్యార్థినిలకు రక్షణ కోసమే షీ టీమ్‌లు ఉన్నాయని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ఎడ్యుకేషన్ అవేర్‌నెస్‌తో పాటు జిల్లాలో షీ టీమ్ బృందాలు, మహిళల భద్రత, రక్షణ, డయల్ 100, సోషల్ మీడియా, ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. సైబర్‌క్రైమ్.జీవోవీ.ఇన్, సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఆశ్యకత గురించి తెలిపారు. ఆన్‌లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుట తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా సైబర్‌క్రైమ్.జీవోవీ.ఇన్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించాఉ. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ, సైబర్ సెక్యూరిటీ సిబ్బంది, షీ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ పంపామని.. 43వేలు దోపిడీ

### 1930కి కాల్‌తో 25,500 మిగిలాయి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన రాథోడ్ కిషన్

**సిర్గాపూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** భార్య డెలివరికి 12వేల రూపాయలు పంపుతామని మాయమాటలు చెప్పి 43వేల రూపాయలు దోచుకునేందుకు యత్నించిన సంఘటన హేమ్లా నాయక్ తండాలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుడు రాథోడ్ కిషన్ కథనం ప్రకారం... తన బావమరిదికి తన భార్య డెలవరి కొరకు 12వేల రూపాయలను పంపుతామని, అంగన్‌వాడి కేంద్రం నుంచి ఫోన్ చేస్తున్నామని, అందుకు క్యూఆర్ కోడ్ చెప్పాలని ఫోన్ రావడంతో తన వద్ద స్మార్ట్ ఫోన్ లేదని తన బావ కిషన్ వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్‌కు పంపాలని కిషన్ ఫోన్ పే క్యూఆర్ కోడ్ పంపేశామన్నారు. అవతలి వ్యక్తి అదే అదునుగా భావించి కిషన్ బ్యాంక్ ఖాతా నుంచి 43570 రూపాయలను మాయం చేశాడన్నారు. తన బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు క్రెడిట్ అయినట్లు తెలుసుకున్న కిషన్ 1930కి కాల్ చేయడంతో 25500 రూపాయలను మనీ హోల్డ్ చేయడంతో డబ్బులు మిగిలిపోయాయన్నారు. కిషన్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎపికె ఫైల్స్ క్లిక్ చేయడమని, క్యూఆర్ కోడ్ చెప్పమని మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దని, గుర్తు తెలియని వారి ఫోన్‌ల నుంచి వచ్చిన మెస్సేజ్‌లను క్లిక్ చేయకూడదని, క్యూఆర్‌కోడ్‌లను ఎవరికి చెప్పవద్దని పోలీసులు మండల ప్రజలకు సూచించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కల్హేర్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** గత నాలుగుగైదు రోజుల నుంచి ఓ మోస్తారుగా వర్షాలు కురియడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణప్రాంతాల వరకు వీధి బజార్లు రోడ్లు, బురదమయంగా మారి దోమలు వ్యాపించి ప్రజలు జ్వరాల బారిన పడే అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్హేర్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు అనిల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ .. ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛందంగా వ్యక్తిగతంగా శుభ్రత పాటించి దోమలు చేరకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా జలుబు, దగ్గు, గోంతునొప్పి, జ్వరం, కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు, శ్వాసకోచ సమస్యలు ఆహారం జీర్ణం కాకపోవడం వంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాకాలంలో వచ్చేమలేరియా, డెంగు జ్వరంతో పాటు హైపటైటిస్ ఇలా అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నాయన్నారు. ఈ వ్యాధులు రావడానికి ప్రధానంగా కలుషిత ఆహారం మురికినీరు, ఎక్కువ కాలం ఒకే ప్రాంతంలో నిలిచి ఉన్న మురికి నీరు వాటిపై వాలే దోమలు ఈ వ్యాధులకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అంతేకాకుండా ఈ సమయంలో చాలా మంది దగ్గుతు కనిపిస్తారు ఇలా ఒకరి నుంచి మరోకరికి దగ్గు వ్యాపించే అవకాశం ఉందన్నారు. తాగే నీటి విషయంలో జాగ్రత్త వహించి, కలుషిత ఆహారం నీటిని దూరంగా ఉండటం వల్ల డయేరియా, టైపాయిడ్, జ్వరం నుంచి రక్షణ పొందవచ్చాన్నారు. మనం నివసిస్తున్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుని చుట్టుపక్కల ఎక్కడ మురుగునీరు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో పానీపురి పళ్లరసాలు ఇతర జింక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

## ఘనంగా చేనేత జాతీయ దినోత్సవం

**సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త:** జాతీయ చేనేత దినోత్సవాన్ని బుధవారం పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనంలో సంఘం మేనేజర్ చిల్వేరి వెంకటేశం, ఉపాధ్యక్షులు గడిల గణేశం, సదాశివపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు శాలువా, పూజలమాలలతో సత్కరించారు. ఈ సదర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పట్టణంలో ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిందని, రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యం మూలంగా కేదులయిందని విచారం వ్యక్తం చేశారు. కార్మికులు చేసిన చీరలకు గిట్టుబాటు ధరలు లేక, చేసిన అప్పులు తీర్చే మార్గం కానరాక నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం కార్యదర్శి పోలా ప్రభు కుమార్, డైరెక్టర్లు గోనే శంకర్, చిల్వేరి రవి కుమార్, మునిపల్లి రమేష్, పద్మశాలి కుల బాంధవులు కోట రవీందర్, మునిపల్లి రామకృష్ణ, గుజ్జరి ఆంజనేయులు, మధునుల నారాయణ, నర్సింలు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలు శుభ్రంగా చూసుకునే... బాధ్యత మహిళలదే

### స్వచ్ఛదనం-పచ్చదనం ప్రత్యేకాధికారిణి, ఐఏఎస్ భారతి హోళికేరి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారిణి, ఐఏఎస్ భారతి హోళికేరి

**ములుగు, ఆగస్టు 7 (ప్రభాతవార్త):** ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే బాధ్యత మహిళలదేనని స్వచ్ఛదనం-పచ్చదనం ప్రత్యేకాధికారిణి, ఐఏఎస్ భారతి హోళికేరి తెలిపారు. స్వచ్ఛదనం-పచ్చదనం ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం ములుగు మండల పరిధిలోని జప్తిసింగాయిపల్లి గ్రామాన్ని ఆమె సందర్శించారు. గ్రామ సమీపంలోని పల్లె ప్రకృతి వనంలో మొక్కను నాటారు. అనంతరం గ్రామపంచాయతీ వదనద మహిళలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఇంటితో పాటు ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా చూసుకునేది ముఖ్యంగా మహిళలేనని అన్నారు. చెట్లను పెంచడంతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నుండి మన ఆరోగ్యాలను రక్షించుకోవచ్చని తెలిపారు. చెట్లు పెంచడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, వర్షాలు సమృద్ధిగా కురవకపోతే కాలుష్యం పెరిగి ప్రకృతి విపత్తు ఏర్పడుతుందన్నారు. భావితరాలు బాగుండాలి అంటే ప్రకృతిని ప్రతి ఒక్కరం కాపాడుకోవాలని సూచించారు. గ్రామంలో వర్షపు నీటిని వృధాగా పోకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకొని ఆ నీటిని ఇంకుడు గుంతల్లోకి ఇంకే విధంగా చూసుకుంటే భూమి రుణం తీర్చుకున్న వాళ్ళం అవ్వడమే కాకుండా భూగర్భ జలాలను పెంపొందించిన వారమవుతామన్నారు. నీటి కోసం రాజ్యాలే కొట్లాడుతున్నాయని, కనీసం మన ఇంటి ఆవరణలో పడే ప్రతి వర్షపు చుక్కనైనా బయటకు వెళ్లకుండా కాపాడుకుంటే చాలు అన్నారు. అదేవిధంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ చెత్త బండిలో వేసి డంపింగ్‌యార్డుకు తరలించాలన్నారు. వర్షాకాలం కావున ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మన పరిధిలో ఉన్న వాటిని మనం చేసినట్లయితే ఈ ప్రకృతిని కాపాడుకున్న వాళ్లమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి జయదేవ్, డిపిఓ దేవకిదేవి, ఎంపిడిఓ పి.వెంకటశ్రీరామకృష్ణశర్మ, కార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్, శోభ, శ్రీలత, రాజు, తిరుపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గజ్వేల్, ఆగస్టు 7 (ప్రభాతవార్త):** దోమల వల్ల వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్కియాలజీ డైరెక్టర్, ఐఏఎస్ భారతి హోళికేరీ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో పలు వార్డుల్లో ఆర్కియాలజీ డైరెక్టర్ ఐఏఎస్ భారతిహోళికేరీ పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

అలాగే యాంటీ లార్వా స్ప్రే ప్రాంతాలను పరిశీలించి దోమల నివారణకు సూచ నలు, సలహాలు ఇచ్చారు. వర్షం నీరు నిల్వ ఉండ కుండా మన ఇంట్లో, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని, దోమల వల్ల వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నాటిన చెట్లను పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రతి ఇంటిలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాలన్నారు. మున్సి పల్‌లో ఎక్కడ చెత్తచెదారం లేకుండా చూడాలని, తడిచె త్త, పొడిచెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. అనంతరం రాజీవ్‌పార్కును సందర్శించి అక్కడ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులతో మాట్లాడి వారు తయారుచేసిన జూట్ బ్యాగులను పరిశీలించారు. అనంతరం పార్కులో మొక్కను నాటి నీళ్ళు పోశారు. వారి వెంట డిఆర్‌డిఓ మహదేవ్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, ప్రాథమిక ఆసుపత్రి వైద్యాధికారి బల్వీర్‌సింగ్, మున్సిపల్ ఏఈ శ్రీధర్‌రెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, మెప్మా సీవో సరిత, ఆశ వర్కర్లు, మహిళా గ్రూపు సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం.. పచ్చదనంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ పట్టణంలో పర్యటిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్, చిత్రంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు7 ప్రభాతవార్త:** స్వచ్ఛధనం.. పచ్ఛధనంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని, ఆరోగ్య మెదక్ జిల్లా లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్ఛధనం.. స్వచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు మెదక్ పట్టణంలోని ప్రధాన వార్డులు, కూడళ్ల వద్ద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో ఉన్న డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ, పచ్ఛధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛధనం.. పచ్ఛధనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు పాటించాలని, ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వస్తువుల్లో నిల్వ ఉన్న నీటని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదేవిధంగా మన గ్రామాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యుత్ లైన్లు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు దూరంగా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛధనం.. పచ్ఛధనం కార్యక్రమంలో మంచి ఫిలితాలు సాధించాలని, నర్సీరీలో మంచి మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన మేర గ్రామంలో పచ్ఛధనం పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. నిర్ధేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛధనం.. పచ్ఛధనం కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛధనం.. పచ్ఛధనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛధనం.. పచ్ఛధనం కార్యనరకమం ద్వారా ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని, ఆ దిశగా మనమంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, సంబంధిత మున్సిపల్ కమీషనర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తహసీల్దార్ బాలరాజు

## విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల స్థాయికి ఎదగాలి

**వర్గల్, ఆగస్టు 7 (ప్రభాతవార్త):** వర్గల్ మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో క్లస్టర్ స్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా వర్గల్ తహసీల్దార్ బాలరాజు, విశిష్ట అతిథిగా రెవెన్యూ అధికారి రాజులు హాజరయ్యారు. విద్యాలయ బ్యాండ్ ట్రూప్ స్వాగతంతో ప్రారంభమైన ఈ క్రీడల్లో వివిధ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్ వందన సమర్పణతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి స్వాగత ఉపన్యాసం చేస్తూ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ ముఖ్య అతిథులకు, విద్యార్థులకు స్వాగతం పలికారు. గత సంవత్సర కాలంగా తమ పాఠశాలలో జరిగిన వివిధ కార్యక్రమాలలో ఏ స్థాయిలో జరిగిన కార్యక్రమం అయినా నిష్పక్షపాతంగా వ్యవహరించామని, ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కళా ఉత్సవంలో ఎంపికైన విద్యార్థులు జాతీయ స్థాయి వరకు ముందుకు సాగారని విద్యాలయ ప్రతిష్టకు ఏమాత్రం భంగం వాటిల్లకుండా ఈ పోటీలను కూడా సమర్ధవంతంగా నిర్వహించి అర్హులైన వారిని ఎంపికచేసి రీజినల్ స్థాయికి పంపిస్తామని తెలిపారు. తహసీల్దార్ బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని, శరీర ఆరోగ్యాన్ని, మానసిక వికాసాన్ని కలిగించేవి క్రీడలేనని తెలిపారు. ఈ క్లస్టర్ స్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఆశిస్తున్నానని అన్నారు. అనంతరం పరుగు పందెం, షార్ట్‌ఫుట్, జావలిన్ త్రో, డిస్కస్ త్రో వంటి వివిధ క్రీడాంశాలతో జరిగే ఈ క్రీడా పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. వివిధ అంశాలతో కూడిన ఈ క్రీడల్లో అండర్-19, అండర్-17, అండర్-14 విభాగాలలో బాలురు బాలికల నుండి ఎంపికలు ఉంటాయని ఈ సందర్భంగా విద్యాలయ పిటి మోహన్‌రావు తెలిపారు. ఈ క్రీడా పోటీలకు వివిధ జిల్లాలకు చెందిన క్రీడా ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కొడుకును చంపిన తండ్రి

**పెద్దశంకరంపేట, ఆగస్టు7 ప్రభాతవార్త:** మానసిక వైకల్యంతో బాధపడుతున్న కుమారుడి పోషణ భారంగా మారడంతో మద్యం మత్తులో తండ్రి కన్న కుమారిడిపై రోకలి బండతో దాడి చేయడంతో కుమారుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం పెద్దశంకరంపేటలో కలకలం రేపింది. విషయం తెలుసుకున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, పెద్దశంకరంపేట ఎస్ఐ శంకర్‌లు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. పెద్దశంకరంపేట పట్టణంలోని ఇందిరా కాలనికి చెందిన పిరైనోళ్ల సాయిలు కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. చిన్న కుమారుడు ప్రదీప్ (16) మానసిక వైకల్యంతో బాధపడుతుండటంతో భరించలేని తండ్రి మద్యం మత్తులో రోకలి బండతో కుమారుడు ప్రదీప్‌పై దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు. పెద్ద కుమారుడు వివాహం కావడంతో ఇంటి పక్కనే జీవనం సాగిస్తున్నాడు. మృతుడి తల్లిదండ్రులు, సాయిలు, భూమమ్మలు మానసిక వైక్యలంతో బాధపడుతున్న చిన్న కుమారుడు ప్రదీప్ బాగోగులను చూసుకుంటున్నారు. బుధవారం ఉదయం మద్యం మత్తలో ఉన్న తండ్రి కుమారుడిపై రోకలి బండతో దాడి చేయగా 16 సంవత్సరాల ప్రదీప్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడి పోషణ భారంగా మారడంతో మద్యం మత్తులో ఉన్న తండ్రి కన్న కొడుకును చంపడం అందరినీ కలిచి వేసింది. మృతుడి తాత పెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దశంకరంపేట ఎస్ఐ శంకర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శివంపేటలో వృద్ధాప్య వైద్య శిబిరం


**చౌటకూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:** మండలంలోని శివంపేటలో బుధవారం ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ వారు నిర్వహించిన వృద్ధాప్య వైద్య శిబిరాన్ని ఎంపిఓ ఆర్ శ్రీకాంత్, డిపియం రవి, పంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శిబిరంలో వృద్ధులకు రక్తపోటు(బిపి), మధుమేహం (రక్తంలో షుగర్), కీళ్ల నొప్పులు, నడుం నొప్పి, అజీర్ణము, మలబద్ధకం, అర్శమొలలు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులను ఉచితంగా రోగులకు పంపిణి చేశారు. శిబిరానికి చేరుకున్న ప్రజలకు ఆయు ర్వేద వైద్య శాలవైద్యా ధికారి డాక్టర్ యం రమేష్ బాబు, ఫార్మసిస్ట్ యం నర్సయ్య, అజీమ్ గ్రామ స్థులు పాల్గొన్నారు.



వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

## ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదైతే సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలి

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ : బక్కి వెంకటయ్య



మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టం ప్రకారం బాధితులకు న్యాయం అందించాలని.. ఎస్సీ, ఎస్టీలపై దాడులను చేయలంటే భయపడేలా పోలీసు శాఖ వ్యవహారించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, సీపీ డా॥అనురాధ, సంబంధితశాఖల జిల్లా అధికారలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదైనప్పుడు..పోలీసు, ఇతర శాఖల అధికారులు వెంటనే స్పందించాలని అదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం ప్రకారం బాధితులకు న్యాయం అందించాలన్నారు.కలెక్టర్, సీపీ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఎస్సీఎస్టీ కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ గురుకులాలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. స్వంత భవనాలు లేని వసతి గృహాలకు భవనలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలలో రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని, అశ వర్కర్లను నియమించాలని ప్రతినెల చివరి రోజు సివిల్ రైట్స్ డేనిర్వహించి ప్రజలకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టంపై అవగాన కల్పించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కార్పోరేషన్ శాఖల ద్వారా అందించే స్వయం ఉపాధి యూనిట్లు పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పకడ్బందీ అమలు చేసి ఎస్సీ,ఎస్టీ దాడులను నివారించడంలోరాష్ట్రస్థాయిలోనే జిల్లా మొదటి స్థానంలో నిలువాలనిన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి,సీపీ డా॥అనురాధలు మాట్లాడారు. సమీక్షాలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్‌కుమార్, కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, పోలీసు, వివిధశాఖల జిల్లా స్థాయి అధికారులు కవిత, అఖిలేష్‌రడెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో మొక్కలు నాటిన కలెక్టర్ క్రాంతి



మొక్కలు నాటుతున్న కలెక్టర్ క్రాంతి

**సదాశివపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త:** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. బుధవారం సదాశివపేట పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కాలనీల్లో మున్సిపల్ కమీషనర్ ఉమ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అవకాశం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటాలని, నాటిన ప్రతి ఒక్క చెట్టుగా పెరిగేలా సంరక్షించుకుంటే భవష్యత్తు తరాలు ఆరోగ్యవంతంగా జీవనం సాగించగలుగుతారన్నారు. కాలుష్యరహిత సమాజానికి మొక్కలు నాటాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పట్టణంలోని కేజీవీబి పాఠశాలను ఆకస్మికంగా తనీఖీ చేశారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. పాఠశాల సమస్యలను విద్యార్థులను, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని ఆసుపత్రిని సందర్శించి రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్‌పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, తహసీల్దార్ సరస్వతి, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీ, వార్డు కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



స్కూల్ ముందు నిరసన తెలుపుతున్న ఎబివిపి నాయకులు

## స్కూల్ ఎదుట ఎబివిపి ఆందోళన

**అత్తాపూర్ ఆగస్టు 7,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ పయనీర్ స్కూల్ బస్ డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్సు బోల్తాపడి విద్యార్థులకు గాయాలైన సంఘటన విషయాన్ని తెలుసుకున్న ఎబివిపి నాయకులు బుధవారం కాటేదాన్‌లోని పయనీర్ స్కూల్ ముందు కూర్చుని నిరసన తెలిపారు. తక్షణమే యాజమాన్యం దిగివచ్చి విద్యార్థులకు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు మాట్లాడుతూ.....స్కూల్ పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని విద్యార్థులను యాజమాన్యం ఆదుకోవాలని నినాదాలు చేశారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే సంఘటన జరిగిందని దీనికి ఎవరూ బాధ్యులని నిలదీశారు. యాజ్యమాన్యం స్పష్టమైన హామీ ఇచ్చేవరకు నిరసన విరమించేది లేదని తేల్చి చెప్పడంతో విషయం తెలుసుకున్న పోలీసులు స్కూల్ దగ్గరకు చేరుకొని ఎబివిపి నాయకులకు యాజమాన్యంతో హామీ ఇప్పించడంతో నిరసనను విరమించారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా యజమాన్యం చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు పాల్గొన్నారు.

## అంబర్‌పేట పోత లింగన్నకు స్థల మార్పిడికి చర్యలు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** అంబర్‌పేట పోత లింగన్న శివలింగాన్ని మరో స్థలంలో ప్రాణ ప్రతిష్ట చేయడానికి దేవస్థాన సేవాసమితి ప్రతినిధులు సిద్ధమయ్యారు. గత నెలలో అంబర్‌పేట బోనాల పండుగలో భవిష్యవాణిలో అమ్మవారు పలకడంతో పోత లింగన్న బొడ్రాయి చోటు మార్పిడి చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు గాంధీబొమ్మ వద్ద గుడిలో ఉన్న లింగన్నను అంబర్‌పేట దేవస్థాన ప్రతినిధులు, బైండ్ల పూజారి నగేశ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా దేవస్థాన సేవాసమితి చైర్మన్ పింజాల జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, మహా శివుడి లింగం ఉండవలసిన ప్రదేశం ఉదయాన్నే బ్రహ్మముహూర్తంలో సూర్యకిరణాలు తగిలే విధంగా బహిరంగంగా ఉండాలనీ, లింగన్న మీద వర్షపు చినుకులు పడాలని, అందుకు అనువైన చోటుకి పోత లింగన్నను స్థల మార్పిడి చేస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా అంబర్‌పేటలోని ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల లింగన్న రాయి రోడ్డు మధ్యలోకి రావడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో శివలింగం ఉన్న స్థలం నుంచి పక్కన ఉన్న మరో స్థలంలోకి వాస్తు ప్రకారం శాస్త్రోక్తంగా ప్రాణప్రతిష్ట చేయడానికి చర్యలు తీసుకుంటు న్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబర్‌పేట దేవస్థాన సేవాసమితి వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్, అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షులు రంగం పిల్లిరాజు, బొడ్రాయి పున:నిర్మాణ కమిటీ కన్వీనర్ పింజాల గిరిధర్ గౌడ్, కమిటీ ప్రతినిధులు పింజాల మహేందర్ గౌడ్, మోర భోజరాజు ముదిరాజ్, పాల్గొన్నారు.

## 12న ఆషాడ బోనాల జాతర హుండీల లెక్కింపు

**బేగంపేట ఆగస్టు 7, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో ఈ నెల 12వ తేదీన గం 9లకు ఆషాడ బోనాల జాతర పండుగ హుండీల లెక్కింపు కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు,సహాయ కమీషనర్ మరియూ కార్య నిర్వహణాధికారి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆలయ అధికారులు తెలియజేసారు.

## కొనసాగుతున్న విద్యార్థుల ధర్నా



కళాశాలలో యూజీ విద్యార్థుల ధర్నా

**సైఫాబాద్, ఆగస్టు 7 (ప్రభాతవార్త):** నిజాం కళాశాల గ్రౌండ్‌లోని అమ్మాయిల కోసం ఉన్న హాస్టల్‌లో మొత్తం యూజీ విద్యార్థులకే అడ్మిషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు చేస్తున్న ఆందోళన బుధవారం నాటికి 5వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా విద్యార్థులు యూజీ విద్యార్థులకే అడ్మిషన్లు ఇవ్వాలని, పీజీ విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వరాదని, ప్రిన్సిపల్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు చేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ యూజీ విద్యార్థుల కోసం గత ప్రభుత్వం 2022లో హాస్టల్ నిర్మించిందని, దీనిలో పీజీ విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలని ప్రకటించడంతో పెద్ద ఎత్తున యూజీ విద్యార్థులు ఆందోళనలు నిర్వహించడంతో యూజీ, పీజీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ఏడాది యూజీ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందని, అందువల్ల హాస్టల్‌లో మొత్తం అడ్మిషన్లను యూజీ విద్యార్థులకే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. యూజీ విద్యార్థులకే హాస్టల్ కేటాయించేంతవరకు ధర్నాలు చేపడతామని, తగిన రీతిలో వారు హెచ్చరించారు. ప్రిన్సిపల్ యూజీ, పీజీ విద్యార్థులకు కేటాయిస్తామని చేసిన ఉత్తర్వులను తాము పట్టించుకోబోమన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం కోసం కృషి చేయాలి



స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ ఆఫీసర్లు

**సైఫాబాద్, ఆగస్టు 7 (ప్రభాతవార్త):** సుల్తాన్‌బజార్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రంలో బుధవారం 'స్వచ్ఛదనం, పచ్చదనం' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా మెడికల్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జె.వెంకటి, ఎస్‌పిహెచ్ఓ డాక్టర్ సాయిబాబా, యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి, నర్సులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో వారు చెత్తను పూర్తిగా తీసివేసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత, పచ్చని పరిసరాలు మానవుని మనుగడకు ఎంతో ముఖ్యమన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం ఉన్న ప్రాంతాల్లో జీవించడం వల్ల అనారోగ్యాలు ఉండవని, మనిషి ఆయుష్షు పెరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం, పచ్చదనంలో అందరూ భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు.

## నిమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం తప్పదు

**పంజాగుట్ట, ఆగస్టు 7 (ప్రభాతవార్త):** నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఆందోళన తప్పదని యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటేష్, నరసింహలు హెచ్చరించారు. బుధవారం నిమ్స్‌లో ఏర్పాటుచేసిన జనరల్‌బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ రెగ్యులైజ్ కార్మికులు అందరికి గతంలో లేబర్ కమిషన్ సమక్షంలో ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత వైద్యం అమలు చేయాలని, వైద్యానికి ఆరోగ్యశ్రీతో ఎలాంటి లింకు పెట్టవద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల డ్యూటీ డబ్బులు వెంటనే ఇవ్వాలని, 2024 ఏప్రిల్, మే రెండు నెలలు పెరిగిన వేతనాన్ని ఎరియర్స్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వేతనాలు ఒకటో తేదినే చెల్లించాలని వారు కోరారు. కార్మికులు అందరికి కనీస వేతనం 26000 చెల్లించాలని, సీనియారిటీ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని, ఐడెంటిటీ కార్డులు వెంటనే ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.లేకుంటే పోరాటం చేస్తున్న కార్మికులకు కూడా అందరికి ఇప్పుడున్నట్లు వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి.బాలాజీ



రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డ వారికి కౌన్సిలింగ్ చేస్తున్న గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి.బాలాజీ

**గోషామహల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన వారికి గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి.బాలాజీ అవగాహన కల్పించారు. బుధవారం గోషామహల్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు ధనలక్ష్మి ఆదేశాల మేరకు బాలాజీ ఆధ్వర్యంలో సిద్దింబర్‌బజార్, ఎంజెమార్కెట్, పురానాపూల్ గాంధీచౌరస్తా వద్ద రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ ప్రాంతాలల్లో సుమారు రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తూ వస్తున్న 40 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారితోపాటు వాహనాలను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి అవగాహన కల్పించారు. రాంగ్ సైడ్ రావడంవల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదముందన్నారు. రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వారికి జరిమానాలు విధించినట్లు చెప్పారు. దీనికితోడు ట్రిబుల్‌రైడింగ్, అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించేలాచూడాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు. ప్రతి వాహనదారులు ముందుగా లైసెన్స్‌వెంట ఉంచుకోవాలని,తలకు హెల్మెంట్ ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత సిగ్నిల్‌జంపు, ఓవర్‌స్పీడ్, రాంగ్ రూట్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారని వివరించారు.

డ్రైవింగ్ లేకుండా వాహనాలను నడిపితే రూ. 5 వేల జరిమానాలు విధిస్తారన్నారు. మూడునెలల పాటు జైలు శిక్షను విధిస్తారని వివరించారు. ప్రతి ఒకరు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు, ఎఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాలేరు వెంకటేష్, పద్మావెంకట్‌రెడ్డి

## 16 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పని ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనిని బుధవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోల్నాక డివిజన్‌లో 'స్వచ్ఛదనం..పచ్చదనం'



స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న లావణ్య, అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** స్వచ్ఛదనం, పచ్చదనంలో భాగంగా గోల్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాలలో అధికారులతో కలిసి బుధవారం డివిజన్ కార్పోరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ క్లినింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. డివిజన్‌లోని సంజయ్‌గాంధీనగర్, దుర్గాసింగ్ లైన్, ఎస్సీ హాస్టల్ లైన్, సుందర్‌నగర్ తదితర ప్రాంతాలలో వారు చెత్తా చేదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మారుతి, జిహెచ్ఎంసి అధికారి హేమలత, మెడికల్ ఆఫీసర్ మైమున్న, ఎస్ఎస్ తిరుపతినాయక్, జిహెచ్ఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, మలేరియా ఎఇ అంబికా, ఆర్‌పిలు సుమతి శ్రీవాణి, జవాన్లుఉ, ఎస్ఎఫ్ఎలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** నేడు(గురువారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు హెచ్ఎండిఏ రోడ్ వైండింగ్ వర్క్ కారణంగా బాచుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని శిఖర విల్లాస్ నుండి బాచుపల్లి సిగ్నల్స్ వరకు, శ్రీనివాస లేక్, పోలీస్‌స్టేషన్, బాచుపల్లి, సీతారామం హోమ్స్, కౌసల్య మణిదీపం, రైసిన్య ఎదురుగా మమత హాస్పిటల్ ప్రాంతాలలో విద్యుత సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రతి విద్యార్థి ఒక నాయకుడిగా తయారవ్వాలి

### ఎబివిపి సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలు

**బేగంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ఒక నాయకుడిగా తయారవ్వాలని ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలు పిలుపునిచ్చారు. బుధవారం ఎబివిపి ఆధ్వర్యంలో యూనివర్శిటీ పీజీ కాలేజ్ సికింద్రాబాద్‌లో మారేడుపల్లి టౌన్ కమిటీని ఎంపిక చేసి బాధ్యతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బాలు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల ఒక ప్రణాళికతో పోరాటం చేసి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మారేడుపల్లి నూతన ప్రశిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన యూనివర్శిటీ పీజీ కాలేజీ ఫిజిక్స్ లెక్చరర్ డా.మల్లారెడ్డి మాట్లాడుతూ ఏబీవీపీ చేసిన అనేక ఉద్యమాల గురించి విద్యార్థి నాయకులకు వివరించారు.ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ పీజీ కాలేజీ ప్రసిడెంట్ విజయ్‌కుమార్, వైస్ ప్రసిడెంట్ ఉడిత్, జాయింట్ సెక్రటరీ మహేష్, శివానిమరియూ యూజీ గర్ల్స్ కన్వీనర్ జ్యోష్న తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ ప్రసిడెంట్‌గా డా. మల్లారెడ్డి,టౌన్ సెక్రటరీగా ప్రణయ్,జాయింట్ సెక్రటరీలుగా హరీష్, మానస, టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ గా గౌతమ్,టౌన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా మనోహర్,రాజు వంశీకృష్ణ, సుమన్, జి.ప్రసాద్, యాదగిరి ఎంపికయ్యారు.



నూతనంగా ఎంపికైన ఎబివిపి మారేడుపల్లి టౌన్ కమీటీ



విజేత శ్రీకృష్ణయాదవ్‌కు మెమెంటో అందజేస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

## 'స్వచ్ఛదనం-పచ్చదనం' విజేతలకు బహుమతుల ప్రదానం

**నార్సింగి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** 'స్వచ్ఛదనం-పచ్చదనం'పై బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ అధికారులు ఇటీవల హైదర్షాకోట్‌లోని ఎస్ఎంపి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పారిశుధ్యం, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్‌తో కలిగే నష్టాలు, హరితహారం, వీధి కుక్కలపై చర్యలు అనే అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు జి.శ్రీకృష్ణయాదవ్, కె.ధనుష్, సృజనారెడ్డి, రింశీ, సంజనాసింగ్, సరోజ్ కుమావత్, రిదామేరాజ్, అబ్దుల్‌హకీం, సోఫియా రాచల్,శ్రీహనిలకు బుధవారం కమిషనర్ శరత్‌చంద్ర, పాఠశాల చైర్మన్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి, కరస్పాండెంట్ చంద్రకళారెడ్డి, అడ్మిన్ డైరెక్టర్ శ్వేతారెడ్డి, సిఇఒలు భవ్యారెడ్డి, దివ్యారెడ్డి, ప్రిన్సిపాల్ జేసుదాస్ స్వచ్ఛదనం-పచ్చదనం లోగోలతో ఉన్న మెమెంటోలను అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, బిల్‌కలెక్టర్ నరేందర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి, కళల ఔన్నత్యాన్ని యువతరానికి అందించాలి : రమణాచారి



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రమణాచారి, విజయకుమార్ తదితరులు

**నాంపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** నేటి సమాజానికి భారతీయ సంస్కృతిని ప్రతిబింబింపజేసే శాస్త్రీయ సంగీత నృత్యరీతుల ఔన్నత్యాన్ని, గొప్పదనాన్ని యువతరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. గాంధర్వం పేరున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పరిశోధకులకు, విద్యార్థులకు, గురువులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ, నవ్య నాటక సమితి సంయుక్త ఆధ్వర్యంలో గాంధర్వం-2 సాధనాత్ సాధ్యం నినాదంతో జాతీయస్థాయి సదస్సు ఈ నెల 10, 11 తేదీల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఆంధ్ర మహిళా సభ వేదికలో జరుగనున్న జాతీయస్థాయి సదస్సుకు సంబంధించిన గోడ పత్రికను రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉదయం సంస్థ అధ్యక్షుడు విజయకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విశిష్ట అతిథులు దైవజ్ఞశర్మ, నిష్టల సుధామాల, డా. నందూరి, డా. హేమ, చలపతి శాస్త్రి, కుసుమ కుమారి, రేణుకా ప్రభాకర్ తదితర ప్రముఖ నాట్యగురువులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సదస్సుకు జాతీయ అంతర్జాతీయ ప్రముఖ గురువులు ఛైర్‌పర్సన్‌గా రావడం, గాంధర్వంలో భాగస్వాములు కావడం, ముఖ్యంగా వర్థిష్టులైన వారందరికీ మీ ఆశీస్సులు అందించి మీ పాండిత్యం, ప్రతిభ వారికంటితే మీ ప్రతిభ ప్రతిఫలిస్తుంది.. ప్రతిబింబించి పరావర్తనం చెందిస్తుందని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు విశ్వవిద్యాలయాలు, అకాడమీ, రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సినవని అభిప్రాయపడుతూ ఈ సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## బాచుపల్లి ఇన్‌స్పెక్టర్‌కు అరుదైన గౌరవం..

**కొంపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆర్థవార్షిక సమీక్ష అప్పుడు ఆమనగల్లు ఇన్స్‌పెక్టర్‌గా ఉనన ఉపేందర్ రావు తనదైన రీతిలో విచారణ జరిపి రెండు హత్య కేసుల్లోన్ల జీవిత ఖైదు, మరో రెండు కేసుల్లోన్ల పది సంవత్సరాల శిక్ష నేరస్థులకు కోర్టు విధించినందుకు తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా మెరిటోరియస్ సర్టిఫికెట్‌ను ప్రస్తుత బాచుపల్లి ఇన్స్‌పెక్టర్‌గా ఉన్న ఉపేందర్‌రావుకు అందజేశారు. అరుదైన గౌరవం లభించినందుకు ఉపేందర్‌రావు సంతోషం వ్యక్తం చేశారు.



ఉపేందర్‌రావుకు మెరిటోరియస్ సర్టిఫికెట్‌ను అందజేస్తున్న డిజిపి

# వైవిధ్యభరితం శంకరనారాయణ పుష్పవిలాసం కావ్యం

### తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ

**రవీంద్రభారతి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** శ్రీరాగరమ్య కల్చరల్ సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మం దిరంలో ముత్యాల జల్లు కురిసే శీర్షికన సంగీత నృత్య సాహిత్య సమ్మేళనం ఆధ్యాత్మిక, భక్తిగీతాలు, కీర్త నలు వివిధ అంశాలతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుండి వచ్చేసిన చిన్నారి కళాకారుల అద్భుత నృత్యప్రదర్శనలతో ఆహుతులను సమ్మోహితుల్ని చేసి మంత్రముగ్ధులను కావించి ప్రశంసలందుకున్నది. హాస్యబ్రహ్మ డా. శంకరనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని విశిష్ట అతిథులు దైవజ్ఞశర్మ, సంస్థ వ్యవస్థాపకురాలు రమ్య, ఆర్. విశ్వేశ్వరరావు, పలువురు ప్రముఖ సంగీత నాట్య గురువులతో కలిసి ముందుగా శంకరనారాయణ రచించిన



పుష్పవిలాసం కావ్యాన్ని ఆవిష్కరిస్తున్న మామిడిహరికష్ణ, రమ్య, దైవజ్ఞశర్మ తదితర అతిథులు

పుష్పవిలాసం కావ్యాన్ని ఆవిష్కరించి తొలిప్రతిని విశ్వేశ్వరరావుకు అందించి ప్రసంగించారు. కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి పుష్పాల బాధలను వర్ణిస్తూ అద్భుతంగా పుష్పవిలాసం కావ్యాన్ని వ్రాస్తే శంకరనారాయణ ఆ ప్రభావంతో వైవిధ్యభరితంగా పుష్పవిలాసం గొప్పగా వ్రాసారని ప్రశంచి ఘనంగా సత్కరించారు. చివరిగా సంగీత నృత్య సాహిత్య ప్రదర్శనల్లో పాల్గొన్న చిన్నారి కళాకారులను సన్మానించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రా లను అందజేసి వారి తల్లిదండ్రులను, గురువులను అభినందించారు.

## గద్దర్ ఇచ్చిన జ్ఞానాన్ని భావితరాలకు అందిస్తాం

**సైఫాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** పాటల ద్వారా కోట్లాది మంది ప్రజలను చైతన్యవంతం చేసిన ప్రజా గాయకుడు ఇచ్చిన జ్ఞానాన్ని భావితరాలకు అందజేస్తామని ఆయన కుమార్తె వెన్నెలగద్దర్ చెప్పారు. గద్దర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆల్ ఇండియా షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు రాజుఉస్తాద్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ వద్దగల డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి వెన్నెల గద్దర్ నివాళులర్పించి మాట్లాడారు.గద్దర్ ఒక శక్తివంతుడని ఆయన చనిపోయి ఏడాది గడిచిందని, ఆయన మన మధ్యలో లేకపోయినప్పటికి ఆయన పాటలు ఆగలేదని, ఊరు, వాడ, పట్టణాలు, నగరాల్లో వినిపిస్తున్నాయని చెప్పారు. గద్దర్ కుమార్తెగా జన్మించడం తన అదృష్టమన్నారు. రాజు ఉస్తాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి గద్దర్ కూడా ఒక కారణమన్నారు. గద్దర్ సేవలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఆయన కుమార్తె వెన్నెలకు రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో తమ వర్గం ప్రభుత్వానికి దమ్ము చూపించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల వారియర్స్ అధ్యక్షుడు జంగా శ్రీనివాస్, బోయామని సత్యనారాయణ, చెరుకు రాంచందర్, ఉత్తమ్ సుమన్, కెవిఎస్ రాజు, మద్దెల ప్రభాకర్, జై, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌నెట్, టివి ఫైబర్ కేబుల్స్‌ను కట్ చేయడం అన్యాయం

### సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోవాలి

**సైఫాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి పరిధిలో విద్యుత్ శాఖాధికారుల ఎలాంటి నోటిసులు జారీ చేయకుండా ఇంటర్‌నెట్, టీవీఫైబర్ కేబుల్ కట్టింగ్స్‌ను తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ కేబుల్ టీవీ, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సతీష్‌బాబు, అరవింద్‌కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో విద్యుత్ స్తంబాలపై ఉన్న కేబుల్ టీవీవైర్‌లను విద్యుత్, జిహెచ్ఎంసి అధికారులు నిర్లక్ష్యంగా తొలగించడం వల్ల లక్షలాది మంది జీవనోపాధి దెబ్బతింటుందని, వినియోగదారులకు తీవ్రమైన అసౌకర్యం ఏర్పడుతుందన్నారు. కేబుల వ్యవస్థను దెబ్బతీసేందుకు కార్పొరేట్ వ్యవస్థ కుట్రలో భాగంగానే కేబుల్స్‌ను కట్ చేస్తున్నారని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలను రూపొందిస్తే తాము పన్నులు కట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, గతంలో ఈ విషయాన్ని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. కేబుల్స్ కటింగ్స్ ఆపకపోతే లక్షలాది కుటుంబాల జీవనోపాధి దెబ్బతిని రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, కట్ చేసిన కేబుల్స్‌ను తిరిగి జాయింట్ చేసేందుకు లక్షలాది రూపాయలు ఖర్చు అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విదేశీ పర్యటనలో ఉన్నందున వారు రాష్ట్రానికి తిరిగి రాగానే వినతి పత్రాలను సమర్పిస్తామని చెప్పారు. స్మార్ట్ సిటి, గ్లోబల్ సిటి చేసి జిహెచ్ఎంసిని సుందరీకరణలో తాము భాగస్వాములం అవుతామన్నారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు సలాం, జైపాల్, పూర్ణచందర్, రమణ, శివాజీ, సతీష్ పాల్గొన్నారు.

## అల్వాల్ బాల్‌రెడ్డిపై కవితలకు ఆహ్వానం

**సైఫాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** సేవా మార్గంను పట్టిన సిద్ధుడు, ధర్మ మార్గాన నడిచిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు అల్వాల్ బాల్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని జాతీయ స్థాయిలో కవితల పోటీలను నిర్వహిస్తున్నామని కవయిత్రి, గాయని వడ్డేపల్లి విజయలక్ష్మి తెలిపారు. అల్వాల్ బాల్‌రెడ్డిపై కవితలు అనే అంశంపై సాహిత్యకారులు తమ కవితలను 20 నుంచి 25 వరుసలుమాత్రమే ఉండాలని, తుదినిర్ణయిం న్యాయ నిర్ణేతలదేనని, కవితలను ఈనెల 20వ తేదీలోగా పంపాలని,ఉత్తమ కవితలకు ప్రధమ బహుమతి రూ. 2,116, ద్వితీయ బహుమతి రూ. 1,616, తృతీయ బహుమతి రూ. 1,116 బహుకరిస్తామని, ప్రోత్సాహక బహుమతులు రూ. 516 అందజేస్తామని చెప్పారు. సాహితీ మిత్రులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని ఆమె ఒక ప్రకటలో కోరారు. ఇతర వివరాలకు సెల్ నెంబరు 6303732862కు ఫోన్ చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## లిఫ్ట్‌లో ఇరుక్కున్న విద్యార్థులను రక్షించిన పోలీసులకు సిపి అభినందన

**ఉప్పల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఉప్పల్ స్కైవాక్‌వద్ద మంగళవారం లిఫ్ట్‌లో ఇరుకున్న విద్యార్థులను రక్షించిన పోలీసులను బుధవారం రాచకొండ సిపి సుధీర్‌బాబు సత్కరించారు. ఉప్పల్ రింగ్‌రోడ్డులో మంగళవారం మధ్యాహ్నం స్కైవాక్‌లిఫ్ట్‌లో రామంతాపూర్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు జ్యోతి, వాసవి, జాన్సన్‌లు ఇరుక్కుపోయి ఇబ్బంది పడిన విషయం తెలిసిందే. దీంతో వారు వెంటనే 100 నెంబర్‌కు డయల్ చేయగా పోలీసులతోపాటు, ట్రాఫిక్ కానిస్టేబుల్స్ డోర్ పగులగొట్టి విద్యార్థులను బయటకు తీసుకుని వచ్చారు. దీంతో బుధవారం రాచకొండ సిపి సుధీర్‌బాబు ఉప్పల్ సిఐ ఎలక్షన్‌రెడ్డితోపాటు, ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి, మహిళా కానిస్టేబుల్ ఝాన్సీలను అభినందించారు. ఉప్పల్ స్కైవాక్ ఘటనలో మహిళా కానిస్టేబుల్స్ కూడా తోటి పురుష సిబ్బందితో పాటు శక్తివంచన లేకుండా శ్రమించి లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకుని వచ్చేందుకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఐటిసెల్ నరేందర్‌గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం : ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

**సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయమని ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సైదులు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం ఐపిఎస్ విశ్వప్రసాద్, ఐపిఎస్ డిసిపి ట్రాఫిక్ 1 రాహుల్ హెగ్డే ఆదేశాలమేరకు హైదరబాద్ వెస్ట్ జోన్, నార్త్ జోన్ పరిధిలో రాంగ్ రూట్, ఆపోజిట్ రూట్‌లో వచ్చే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. పై నిబంధనల ఉల్లంఘనదారుల నుండి తాత్కాలికంగా వాహనాలను జప్తుచేయడమేగాక చలాన్లు నమోదు చేసి వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఎలాంటి తప్పిదాలు, లేకుండా రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా అలాగే ప్రమాదాలకు కారకులు కాకుండా ఉండేందుకు వాహనదారులు సహకరించవల్సిందిగా ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ మొత్తంగా సుమారు 1200 వాహనాలు, 3 గంటల సమయంలో పట్టుకున్నామని తెలిపారు. ఈ ఉల్లంఘన వాహనాలను అన్నింటినీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జమచేసి, ఉల్లంఘణదారులందరికీ ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ పరిధి ఏసీపీ హరిప్రసాద్, ఎస్సార్‌నగర్, పంజాగుట్ట, జూబ్లీహిలన్స్, బంజారాహిల్స్ ఇన్స్‌పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బస్తీల సమస్యలను పరిష్కరించాలి

**మెహిదీపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త :** కార్వాన్ డివిజన్‌లోని పలు బస్తీలు,కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎంఐఎం నాయకులు గోద వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యూసాయినగర్, సాయినగర్, హీరానగర్, అల్లూరి సీతారామరాజునగర్‌లలో డ్రైనేజీ, సీసీరోడ్లు, విద్యుత్ స్తంబాలు, తాగు నీటి పైప్‌లైన్ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వీటితో స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తీర్చాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ...కార్వాన్ డివిజన్‌లోని బస్తీలు, కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కోట్లాది నిధలను విడుదల చేయించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే డివిజన్‌లో పలుచోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. వినతిపత్రంలో తెలిపిన పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌కు బస్తీ వాసులు పుష్పగుచ్ఛం అందజేశారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై క్విజ్ పోటీలు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఆగస్టు 1నుంచి 7 వరకు వరల్డ్ బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్ " సందర్భంగా నేషనల్ నియోనాటాలజీ ఫోరం తెలంగాణ స్టేట్ (ఎన్ఎన్ఎఫ్‌టిఎస్), ఇండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిక్స్ ట్వీన్‌సిటీస్ చాప్టర్, పిడియాట్రిక్ అకాడమీ ఆఫ్ తెలంగాణ స్టేట్, సుషేనా హెల్త్, ఫెర్నాండేజ్, పారామిత ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో వార్షిక బ్రెస్ట్ ఫీడింగ్ క్విజ్‌ని నిర్వహించారు. బుధవారం మాసప్‌ట్యాంక్‌లోని ఓహోటల్‌లో నిర్వహించిన ఈక్విజ్‌లో శిశువైద్యులు, నియో నాటాలజిస్ట్, నర్సులు, మంత్రసానులు, విద్యార్థులకు 60 మందికిపైగా హాజరయ్యారు. ఈసందర్భంగా తల్లిపాలకు సం బంధించిన వైజ్ఞానిక అంశాలోలన అవగామాన కల్పించడం, తల్లిబిడ్డల ఆరోగ్య ప్రయోజనాలు, పోషకాహార సమాచారం, తల్లిపాలు ఇచ్చే పద్ధతులు, సాధారణంగా ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడం వంటి అంశాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం క్విజ్‌లో ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందజేశారు.

# విద్యుత్ స్థంబాలపై ప్రమాదకర కేబుల్స్‌ను తొలగించండి

## టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారుఖీ ఆదేశం



మాట్లాడుతున్న ముషారఫ్ ఫారుఖీ

**హైదరాబాద్, ఆగస్టు 7,(ప్రభాతవార్త):** గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని విద్యుత్ స్తంబాలపై గుట్టలుగుట్టలుగా వేలాడుతూ పాదాచారులకు, వాహనదారులకు, విద్యుత్ సిబ్బందికి ప్రమాదకరంగా ఉన్న కేబుల్స్, ఇతర వస్తువులను తొలగించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ ముషారఫ్ ఫారుఖీ ఆదేశించారు. ఈమేరకు బుధవారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో కేబుల్స్ ఆపరేటర్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థ ప్రతినిధులు, కేబుల్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎండి మాట్లాడుతూ కరెంట్ పోల్స్‌మీద కెపాసిటీకి మించి కేబుల్స్, కేబుల్ బండిల్స్ వివిధ ఆకారాల్లో ఉన్న టెలికాం పరికరాలు వేలాడదీయడం వల్ల విద్యుత్ పోల్స్‌పై అదనపుభారం పడి వంగిపోవడం జరుగుతుందన్నారు. అంతేకాక కేబుల్స్ చిందరవందరగా ఫుట్‌పాత్‌లపై పడి పాదాచారులకు ఇబ్బందిగా మారి ప్రమాదకరంగా ఉంటున్నాయన్నారు. ఇటీవల తాము జరిపిన ఫీడర్ సర్వేలో చాలా వరకు ఉపయోగం లేని కేబుల్స్ గుట్టలు గుట్టలుగా ఉన్నాయని, పోల్ మొత్తం ఈకేబుల్స్‌తో చుట్టిఉండటం వల్ల తమ విద్యుత్ సిబ్బంది మరమ్మత్తులు చేపట్టడంతో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కావున వెంటనే నగరంలోని ప్రధాన రహదారుల్లో వారంరోజుల్లో, ఇతర ప్రధాన రహదారుల్లో రెండు వారాల్లోగా నిబంధన ప్రకారం కేబుల్స్ అమర్చేలా చర్యలు తీసుకోవాలని ఆపరేటర్లను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు కె.రాములు, సుధారాణి, జోనల్ చీఫ్ ఇంజినీర్లు కె.సాయి బాబా, నర్సింహస్వామి, బిక్షపతి, ఆనంద్ పాల్గొన్నారు.

# వాహనదారులు ఇబ్బందులు కలగకుండా చర్యలు

**నిజాంపేట్, ఆగస్టు 7, (ప్రభాతవార్త):** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేపట్టి పలు కార్యక్రమాలలో మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. బుధవారం 15, 16వ డివిజన్ రాజీవ్‌గాంధీనగర్, 13వ డివిజన్ శ్రీనివాస హౌసింగ్ సొసైటీ కాలనీలో రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, కమిషనర్ రామకృష్ణరావు, కార్పొరేటర్ ఆగంపాండు ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షకాలం దృష్ట్యా వాహన దారులకు, ప్రజలకు ఎలాంటిఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి, సుబ్బారావు, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

### విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**నిజాంపేట్, ఆగస్టు 7, (ప్రభాతవార్త):** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం 16వ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, కమిషనర్ రామకృష్ణ రావు, కార్పొరేటర్ ఆగంపాండు ముదిరాజ్, ప్రజా ప్రతినిధులతో కలిసి విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించిన స్కూల్ యాజమాన్యానికి, వెన్నెల పొదుపు సంఘం అమ్మ ఆదర్శ ఉచిత స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ కేంద్రం నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో పూలమొక్కలు నాటి, దోమల వలన కలిగే డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల పావని జగన్‌యాదవ్, బాలాజీ నాయక్, కో ఆప్షన్ సభ్యులు వాణి శ్రీపైన్, నాయకులు ఆవుల జగన్‌యాదవ్, రాజమోహన రెడ్డి, నాగరాజ్‌యాదవ్ పాల్గొన్నారు.

# ఐపిఓ షేర్ల పేరుతో మరో మోసం

## షేర్ మార్కెట్ మోసాలు పెరుగుతున్నాయన్న సైబర్ క్రైమ్ పోలీసులు



**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** షేర్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో మోసాలు జరుగుతున్నా, వృద్ధులకు, విశ్రాంత ఉద్యోగులకు వాటిపై అవగాహనా లోపం ఉందని సైబర్ క్రైమ్ పోలీసులు చెబుతున్నారు. నెలలో ప్రతి బుధవారం సైబర్ నేరాల మీద అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నా, ఎలెక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియాల్లో ఒక్కటి వదలకుండా వివిధ ఆన్‌లైన్ వేదికల్లో వార్తలు ప్రసరిస్తున్నాగానీ ఫలితం లేదని తెలిపారు. సైబర్ నేరగాళ్ళ మాటలు నమ్మి పెట్టుబడులు పెట్టి, లేదా నకిలీ పోలీసుల బెదిరింపు ఫోన్ కాల్స్‌కు భయపడి ఎందరో డబ్బు పోగొట్టుకుంటున్న కేసులు ప్రతిరోజూ నమోదవుతున్నాయని పేర్కొన్నారు. వాటిని అరికట్టే చర్యలు చేపట్టినా, ప్రజల్లో కొందరికి అవగాహనా లోపం ఉందని చెబుతున్నారు. తాజాగా ఐపీఓ షేర్లలో పెట్టుబడి పేరుతో నగరానికి చెందిన 58 ఏళ్ళ ప్రైవేటు ఉద్యోగిని మోసం చేసి రూ.6లక్షలు కాజేశారు సైబర్ నేరగాళ్ళు. సైబర్ క్రైమ్ పోలీసుల వివరాల ప్రకారం, తొలుత బాధితుడికి వాట్సాప్ ద్వారా ఐపిఓ షేర్లలో అధిక లాభాలు పొందే అవకాశాలు, ఇన్వెస్ట్‌మెంట్ వివరాలు పంపిన నిందితులు, కొంత మొత్తంలో పెట్టుబడి పెట్టిన బాధితుడికి లాభాలు పంపించి నమ్మబలికారు. అనంతరం వచ్చిన లాభాలు మరికొంత జత చేసి కే.సీ ఎంటర్‌ప్రైజెస్, బంధన్ బ్యాంక్, వీకే ఎంటర్‌ప్రైజెస్, ఐడీఎఫ్‌సీ వంటి సంస్థల్లో పెట్టుబడులు పెట్టమని ప్రోత్సహించారు. వారు చెప్పినట్లే చేసిన బాధితుడు, రెండోసారి వచ్చిన లాభాలు ఉపసంహరించడానికి ప్రయత్నించగా వీలుకాలేదు. దాంతో నిందితులకు సమస్యను చెప్పగా, చూపిస్తున్న లాభాల్లో 10శాతం తమకు పంపితే డబ్బు విత్‌డ్రా చేసుకునే సౌలభ్యం ఉంటుందని మభ్యపెట్టారు. వారు చెప్పినట్లే చేసి మరింత డబ్బు కోల్పోయిన బాధితుడు ఇది సైబర్ మోసమని ఆలస్యంగా తెలుసుకున్నాడు. ఈరీతిలో అతడు రూ.6,14,000 పోగొట్టుకున్నాడు. దాంతో నగర సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా, ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి గ్రూపుల్లో వచ్చే ఎటువంటి వ్యాపార ప్రకటననీ నమ్మవద్దని, సైబర్ నేరం అరికట్టడానికి కేవలం అవగాహన ఒక్కటే ప్రధాన మార్గమని తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగిన 24 గంటల గోల్డెన్ అవర్ దాటక ముందే బాధితులు 1930కి ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న డబ్బు తిరిగి పొందే అవకాశం ఉందన్నారు.

# 10.30 గంటలకు ఆఫీసులో ఉండాల్సిందే

* జిహెచ్ఎంసి హెడ్ఆఫీసులో మేయర్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ
* ఉద్యోగుల ఆలస్యంపై ఆగ్రహం.. సమయపాలన పాటించనివారికి మెమోలు
* ప్రధాన కార్యాలయంలో బయోమెట్రిక్, ఫేక్‌రికగ్నేషన్ పెట్టాలని ఆదేశం



జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల్లో తనిఖీ చేస్తున్న మేయర్ విజయలక్ష్మి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగుల తీరుపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో సమయపాలన పాటించడం లేదంటూ మండిపడ్డారు. విధులకు ఆలస్యంగా హాజరవుతున్న ఉద్యోగులకు మెమోలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.ఇటీవల కొందరు డిపార్ట్‌మెంట్ ఉద్యోగులపై పదేపదే ఆరోపణలు రావడంతో బుధవారం ఉదయం 11 గంటలకు మేయర్ విజయలక్ష్మీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరిపాలన విభాగం అధికారి నళిని పద్మావతితో కలిసి అన్ని అంతస్తుల్లో ప్రతి డిపార్ట్‌మెంట్‌ను తనిఖీ చేశారు. సుమారు గంటన్నరపాటు అన్ని విభాగాలు పరిశీలించి ఉద్యోగుల పనితీరును ఎండగట్టారు. ఏ సమయానికి విధులకు హాజరవుతున్నారు. ఆఫీసు సమయంలో వ్యక్తిగత పనులెందుకు అంటూ పలువురు ఉద్యోగులను ప్రశ్నించారు. మరికొంతమదిని అబద్దాలు చెప్పొద్దు.. ఎన్నిగంటలకు వచ్చారో చెప్పాలని నిలదీశారు. పనిచేయడం ఇష్టంలేకపోతే ఉద్యోగాల్లో నుంచి వెళ్లిపోవాలని హెచ్చరించారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌ను ఇకపై తానే స్వయంగా పరిశీలిస్తానని, ఆలస్యంగా వచ్చేవారిని గుర్తించి గైర్హాజరు కింద నమోదు చేయాలని పరిపాలన విభాగం అధికారులను మేయర్ ఆదేశించారు.

### చెడ్డ పేరు రాకూడదనే...

జిహెచ్ఎంసి పనితీరుకు చెడ్డపేరు రాకూడదనే ఇనాళ్లు కార్యాలయాల్లో తనిఖీలు చేయలేదన్న మేయర్ ఆ అవకాశాన్ని కొందరు దుర్వినియోగం చేస్తూ జిహెచ్ఎంసికి చెడ్డపేరు తీసుకువస్తున్నారని మండిపడ్డారు. ఇక నుంచి ఆలస్యమైందనే మాట వినిపించ కూడదని, ఎలాంటి వివరణలు ఇవ్వ కూడదని ఉద్యోగులను హెచ్చరించారు. మధ్యాహ్నం 12 గంటలవుతున్నా క్వాలిటీ కంట్రోల్ సూపరింటెండెంట్ ఎస్ఎస్ నిత్యానందం విధులకు హాజరుకాకపోవడంపై మేయర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసికి సంబంధించిన ఇకపై రిజిస్టర్‌లో సంతకాలు చేయడం ఉండదని, బయోమెట్రిక్ విధానంతోపాటు ఫేస్ రికగ్నైజ్‌లను తప్పని సరిగా అమలుచేస్తామని విజయలక్ష్మీ పేర్కొన్నారు.

### 10.30వరకు విధులకు హాజరుకావాల్సిందే...

ప్రతి ఉద్యోగి ఉదయం 10.30 గంటలకల్లా విధులకు హాజరుకావాలని మేయర్ ఆదేశించారు. ఉద్యోగులు సమయానికి విధులకు హాజరవుతేనే ప్రజలను సకాలంలో పనులు జరుగుతాయన్నారు. అలాగే సంబంధిత శాఖల ఫైల్స్ పనితీరును త్వంలోనే పరిశీలించనున్నట్లు మేయర్ వివరించారు. మరోవైపు బల్దియాలో ఏళ్లతరబడి పాతుకుపోయిన అధికారుల బదిలీలు ఉంటాయని వారం రోజుల్లో అంతర్గత బదిలీలు చేయనున్నట్లు మేయర్ విజయలక్ష్మీ స్పష్టం చేశారు.





# చేనేతరంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద

**బేగంపేట ఆగస్టు 7,ప్రభాతవార్త :** చేనేత రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు ఛైర్‌పర్సన్ శుభాకాంక్షలు తెలియజేసారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేరెళ్ల శారద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.చేనేత కార్మికులను ప్రోత్సహించడం అందరిబాధ్యత అన్నారు. నేత వస్త్రాలను ధరిద్దాం. నేతన్నలను కాపాడుకుందాం అంటూ ఆమె పిలుపు నిచ్చారు.అనంతరం చేనేత మహిళా కార్మికుల సమయాలను అడిగి తెల్సుకుని అండగా ఉంటామని భరోసా కల్పించారు.జియో ట్యాగ్ ఉన్న మహిళలకు మరియూ చేనేత అనుబంధ కార్మికుల సమస్యలు తెల్సుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.

### మార్షల్ ఆర్ట్స్ విద్యకు ప్రభుత్వం చేయూతనందించాలి

#### మాజీ సైనికుడు కామేశ్వరరావు

**హైదరాబాద్, ఆగస్టు 7,ప్రభాతవార్త:** మార్షల్ ఆర్ట్స్ విద్యకు ప్రభుత్వం చేయూతను అందించాలని మాజీ సైనికుడు కామేశ్వర్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను భారతసైనిక దళంలో 20సంవత్సరాలు ఉద్యోగాన్ని నిర్వహించి దాదాపు 15వేలమంది ఆర్మీసైనికులకు మార్షల్‌ఆర్ట్స్ విద్యను అందించినట్లు తెలిపారు. పదవీవిరమణ అనంతరం ఐదువేలమంది విద్యార్థినీ విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ క్రీడను నేర్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సమాజంలో మార్షల్ ఆర్ట్స్ విద్య ప్రతిఒక్కరికీ అవసరమని ముఖ్యంగా సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మహిళలు తప్పనిసరిగా మార్షల్‌ఆర్ట్స్ నేర్చుకోవాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం తనకు కొంతస్థలాన్ని కేటాయిస్తే ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ ఉచితంగా నేర్పిస్తానని ఆయన పేర్కొన్నారు.

# కల్తీ ఆహార పదార్థాలపై నిరంతర తనిఖీ

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** క్వాలిటీ లేని ఆహారాన్ని నగరంలోనూ, నగర శివారుల్లోనూ ఉన్న ఎన్నో హోటళ్ళలో విక్రయిస్తుండడంతో కస్టమర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తినాగానీ, ఫుడ్ సేఫ్టీ, శానిటేషన్ అధికారులు పట్టించుకోవట్లేదన్న విమర్శలు తలెత్తిన నేపధ్యంలో జీహెచ్ఎంసీ కమీషనర్ కె.అమ్రపాలీ ఐఏఎస్ స్పందించారు. కల్తీ ఆహార పదార్థాల నియంత్రణకు నిరంతరం తనిఖీలు చేసేలా ఫుడ్ సేఫ్టీ అధికారులకు ప్రతివారం టార్గెట్ ఇవ్వాలని చెప్పారు. ఈ మేరకు హెల్త్ అడిషనల్ కమీషనర్‌ను ఆదేశించారు. అడిషనల్ కమీషనర్లు, జోనల్ కమీషనర్లతో బుధవారం జరిగిన టెలీకాన్ఫరెన్స్‌లో కమీషనర్ అమ్రపాలి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, హోటళ్ల లోనూ, స్టార్ రెస్టరెంట్లలోనూ, తోపుడు బండి మీదా విక్రయించే తినుబండారాల్లో కల్తీని నియంత్రించడానికి నగరంలో నలుమూలలతో పాటు నగర శివారుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని చెప్పారు. శివారుల్లోని అనుమతులు లేని ఎన్నో హోటళ్ళు, రెస్టారెంట్లు వెలుస్తున్నాయని, సరైన నాణ్యత లేకుండా అడ్డగోలుగా కల్తీ సరుకులతో వంటలు చేస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయన్నారు. అంతేకాకుండా రోడ్ల మీద ట్రాఫిక్ సైన్లను, మరమ్మత్తులను ఆగస్టు మాసంలోగా పూర్తి చేయించాలని జోనల్ కమిషనర్‌లను ఆదేశించారు. సీఆర్ఎంపీ ద్వారా లైనింగ్, జీబ్రా క్రాసింగ్, లైన్ మార్కింగులతో పాటు ఫుట్‌పాత్‌ల మీద ఖాళీలను త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే జీహెచ్ఎంసీ అంతర్గత బదిలీలపై ఆమె చర్చించారు. జూనియర్‌అసిస్టెంట్ నుంచి సూపరింటెండెంట్‌వరకూ జరిగే అంతర్గత బదిలీలకు కమిటీ నిర్ణయం మేరకు నిభందనలను అనుసరించాలన్నారు. ఈ మేరకు బదిలీల ప్రక్రియ కొనసాగించాలని సూచించారు.

### అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

**కంటోన్మెంట్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** తెల్లరేషన్ కార్డు హోల్డర్లకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని ఓ డీలర్ ఆటో రిక్షాలో అక్రమంగా తరలిస్తున్న 4 క్వింటాళ్ల బియ్యాన్ని తుకారాంగేట్ పోలీసులు పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ మాలోతు శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం అడ్డగుట్టలో రేషన్ డీలర్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్ కార్డు హోల్డర్లకు అందజేయాల్సిన సబ్సిడి బియ్యాన్ని కిలోకు 7 రూపాయల చొప్పున కొనుగోలు చేసి కిలోకు 15 రూపాయల చొప్పున విక్రయించేందుకు చందానగర్‌లో ఆటో రిక్షాలో తరలిస్తున్నాడు. విషయం తెలుసుకున్న తుకారాంగేట్ పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని రేషన్ షాపు డీలర్ మల్లిఖార్జున్, అతని కుమారుడు వీరసాయి, ఆటో డ్రైవర్ భక్త తుకారామ్‌లను అదుపులోకి తీసుకొని బియ్యాన్ని, ఆటోరిక్షాను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్ తెలిపారు.

# విజయనగర్ కళాశాల స్వర్ణోత్సవాలకు త్రిపుర గవర్నర్

**నాంపల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** విజయనగర్ కామర్స్ కళాశాల స్వర్ణోత్సవ సంబరాలకు త్రిపుర రాష్ట్ర గవర్నరు ఎన్.ఇంద్రసేనారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనున్నట్లు కళాశాల గవర్నింగ్ బాడీ అధ్యక్షుడు ఆచార్య జి.గోపాల్‌రెడ్డి వెల్లడించారు. ఈ నెల 22న మసాబ్‌టాంక్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ఆర్కిటెక్చర్ కళాశాల వేదికగా సాయంత్రం 5గంటల నుండి ఘనంగా స్వర్ణోత్సవాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఈ మేరకు కళాశాల గవర్నింగ్ బాడీ విస్తృత సమావేశంలో కళాశాల స్వర్ణోత్సవ సంబరాలు జరపాలని నిర్ణయించిందన్నారు. ఎన్.ఇంద్రసేనారెడ్డితోపాటు విశిష్ట అతిథులుగా కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య భట్టు సత్యనారాయణ, ఓయు కామర్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ఆచార్య కృష్ణచైతన్య తదితరులు పాల్గొంటారని తెలిపారు. కళాశాల కార్యదర్శి రాజమహేందర్‌రెడ్డి 50 ఏళ్లుగా కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన ఉత్తమ బోధన, విలువలు కల్గిన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఎందరో దేశ విదేశాల్లో అత్యున్నతస్థాయిలో పనిచేస్తున్నారని, తమ కళాశాలకు గౌరవాన్ని తెస్తున్నారని వివరించారు. కరస్పాండెంట్ డా.గోపాల్, స్వర్ణోత్సవాల కమిటీ సభ్యుడు ఆచార్య శివరాజ్, ఆచార్య మనోహర్, దత్తాత్రేయ, అశోక్‌కుమార్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, ఆగస్టు 7ప్రభాతవార్త:** ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని నివాసంలో మోండా మారెకెట్ గ్యాస్‌మండికి చెందిన వినయ్ కుమార్ కిడ్నీవ్యాధితో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం సిఎం ఆర్ఎఫ్ నిధి నుంచి మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ కుటుంబసభ్యులు తలసానికి కృతజ్ఞతలు తెలిపారు.

### కేంద్రం నిధులతోనే కంటోన్మెంట్ అభివృద్ధి : రామక్రిష్ణ

**కంటోన్మెంట్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందని బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. కంటోన్మెంట్ 1వ వార్డులోని చిన్నతోకట్ట, సంజీవయ్య నగర్, 3వ వార్డులోని గన్‌రాక్ ఎన్‌క్లేవ్,సీతారామ్ కాలనీ ప్రాంతాల్లో లక్షలాధి రూపాయల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వ నిధులు, బోర్డు నిధులతోనే వివిధ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కంటోన్మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానకి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ంలోని 118 నియోజకవర్గాలకు ఏ విధంగా నిధులు కేటాయిస్తున్నారో అదే విధంగా కంటోన్మెంట్‌కు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహం కాలి జిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్, బిజెపి నాయకులు వీరవర్ధన్, కొమ్ముల మధు, శంకర్,సంతోష్, ఏకాంబరం, అశోక్, యాదగిరి, సిద్దార్థ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : లింగాని

**అడ్డగుట్ట, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రోగాల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా తుకారాంగేట్ కొండా రెడ్డి పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలునాటారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, మనోహర్, దాసరి, సత్తయ్య గౌడ్, వసంత, పొన్నాల రాజు, అమర్, మల్లేశ్, దేవయ్య, శంకర్, వార్డు ఇన్‌ఛార్జి సౌజన్య, అగ్రి కల్చర్ సూపర్‌వైజర్ సింధుజా, సురేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రెసిడెంట్ జికె.దేశ్‌పాండే, డి.రాఘవులు

### న్యాయవాదులపై పోలీసుల దాడిని ఖండిస్తూ డిఆర్‌టి లాయర్ల నిరసన

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** కేసు విషయంలో మాట్లాడేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఇద్దరు న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి, దాడులు చేయడాన్ని ఖండిస్తూ డిఆర్‌టి (డెబిడ్స్ రికవరీ ట్రిబ్యునల్) బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం నిరసన తెలిపారు. ఈమేరకు హైకోర్టు వద్ద అసోసియేషన్ ప్రెసిడెంట్ జికె దేశ్‌పాండే, జనరల్ సెక్రటరీ డి.రాఘవులు సహా పలువురు లాయర్లు నిరసన బ్యాడ్జీలు ధరించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో పలు కేసుల్లో వాదిస్తున్న న్యాయవాదులపై దాడుల పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈదాడులు న్యాయవాదుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని న్యాయవాదులకు ప్రభుత్వం తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ కె.కల్యాణ్‌చక్రవర్తి, ట్రెజరర్ ఆదిరన్ కిరణ్‌రాజ్, స్పోర్ట్ అండ్ కల్చరల్ సెక్రటరీ సిహెచ్‌కిశోర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎ.నరేష్, శ్రవన్‌కుమార్, రాజేశ్వరి సహా పలువురు జూనియర్ లాయర్లు పాల్గొన్నారు.

### ఒయు మేనెజ్‌మెంట్ ఫ్యాకల్టీగా ప్రొ. శ్రీరాములు పదవీ బాధ్యతలు స్వీకరణ

**తార్నాక, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ డీన్‌గా సీనియర్ ప్రొ.శ్రీరాములు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు.ప్రస్తుతం ప్రొ. శ్రీరావులు ఒయు కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపల్‌గా ఉన్నారు. గతంలో ఆయన కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా, పిజీఆర్ఆర్ సీడీఈ జాయింట్ డైరెక్టర్‌గా, చీఫ్ వార్డెన్‌గా, కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(సిడీసీ) డైరెక్టర్, మేనేజ్‌మెంట్ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. పదవీభాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆడిటోరియంలో డీన్ ప్రొ.శ్రీరాములులు వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొ.శ్రీరాములు మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు, సదస్సులు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తామన్నారు. పరిశోధనలను పటిష్ఠ పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీన్ ప్రొ. వెంకటయ్య, హెడ్ ప్రొ. సుధ, బీఓఎస్ చైర్మన్ ప్రొ.స్మితా సాంబ్రాని, ప్రొ.వై. జాహంగీర్, డా. విద్యాసాగర్ రావు, డా. సమున్నత, పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్లు వి.శేఖర్, ఆర్. నాగేశ్వర్ రావు, సిద్దార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ డా. నాగయ్యతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాంగ్‌రూట్‌లో వస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తాం

## ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్



**పంజగుట్ట, యూసుఫ్‌గూడ, ఆగస్టు 7 (ప్రభాతవార్త):** నిబంధనలు అతిక్రమించి వాహనదారులు రాంగ్‌రూట్‌లో వస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని నగర ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ పి. విశ్వప్రసాద్ హెచ్చరించారు. బుధవారం కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో వాహనదారులకు అవగాహనతో పాటు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిబంధనలు అతిక్రమించి రాంగ్‌రూట్‌లో వచ్చిన వేయి మంది వాహనదారులకు అవగాహన కల్పించడంతోపాటు వారికి ఫైన్‌వేసి వాహనాలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల గురించి గత కొద్ది రోజులుగా పరిశీలించడం జరిగింది. చాలా ప్రాంతాలలో రాంగ్‌రూటే ప్రధాన సమస్యగా గుర్తించామన్నారు. డైరెక్షన్‌కు వ్యతిరేకంగా వెళ్లడం వల్ల తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, నిబంధనలకు అనుగుణంగా వచ్చేవారు వీరివల్ల ప్రమాదాల బారినపడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ రద్దీగా ఉన్న సమయంలో ఒక వాహనదారుడు నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాన్ని నడపడం వలన ట్రాఫిక్ మొత్తం స్తంభించిపోతున్నదని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా అతివేగం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. రాత్రి సమయాలలో వాహనాలు రోడ్లపై ఎక్కువగా ఉన్నపుడు రాంగ్‌రూట్‌లో వస్తే తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఎదుటివారి జీవితాన్ని బలి తీసుకునే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ఆయన నిబంధనలు అతిక్రమించిన వాహనదారులను ప్రశ్నించారు. బఉుధవారం కేవలం 3 గంటల సమయం పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని, ట్రాఫిక్ తక్కువ ఉన్న సమయంలోనే డ్రైవ్ చేపడితే వేయి మంది రాంగ్‌రూట్‌లో పోలీసులకు దొరికిపోయారని, రోజంతా ఎంతమంది ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తున్నారో ఆలోచించాలని ఆయన కోరారు. చట్టం అంటే గౌరవం, చట్టం అంటే భయం కలిగించడానికే నగర పోలీసు కమీషనర్ ఆదేశాల మేరకు ఈ డ్రైవ్ నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వాహనదారుడు వందమీటర్ల కోసం షార్ట్‌కట్‌లో వచ్చి ప్రమాదానికి కారణమవుతూ మరో వాహనదారుడిని బలి తీసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశమే లేదన్నారు. వాహనదారులు దయచేసి అర్థం చేసుకోండి.. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకండి..గడిచిన పదిరోజుల్లోనే వేలాది వాహనదారులు సెల్‌ఫోన్ మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారని ఆయన తెలిపారు. విదేశాలలో మాదిరిగానే పాదచారులకు వాహనదారులు అత్యంత గౌరవం ఇవ్వాలని ఆయన సూచించారు. ట్రాఫిక్‌లో అంబులెన్స్‌లు నిలిచిపోతున్న విషయంలో ప్రత్యేక శ్రద్ధపెట్టడం జరుగుతుందని, దీనికోసం త్వరలోనే ఒక యాప్‌ను నగరంలో అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఏసీపీ కె.హరిప్రసాద్ లతో పాటు వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 7న వినాయకచవితి, 17న నిమజ్జనం

**గోషామహల్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడు గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు శ్రీకారం చుడుతున్నారు. ఈమేరకు బుధవారం బహేతి భవన్ లోని సమితి కార్యాలయాన్ని వినాయక పూజలను చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతనంగా ఉత్సవ సమితి అధ్యక్షుడు జి.రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రాజవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి రావినూతల శశిధర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితి ప్రారంభమై 17వ తేదీ అనంత చతుర్ధశిరోజు నిమజ్జనం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటసారి వినాయక ఉత్సవాలు రావడం మూలంగా ఉచిత విద్యుత్‌తోపాటు సామూహిక నిమజ్జనంవరకు ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాదు లేకుండాచూడాల్సిన బాధ్యత ఉందన్నారు. మండపాల నిర్వాహకులు పోలీసుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరంలేదని, కేవలం సమాచారం పోలీసులకు ఇవ్వాలని వారు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ 24 అసెంబ్లీ నియోజక వర్గాలకు వినాయక ఉత్సవ సమితి కన్వీనర్లును నూతనంగా నియమించినట్లు చెప్పారు. 8 మున్సిపల్ కార్పొరేషన్‌లతోపాటు కొత్త కమిటీలు వేయడం జరిగిందన్నారు. గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై త్వరలో అన్ని ప్రభుత్వశాఖలతో సమన్వయ కమిటి నిర్వహిస్తాన్నారు. ఈసారి గణేష్ సామూహిక నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. దేశంలో కొందరు సామూహిక హిందు ఉత్సవాలపైన విషం చిమ్ముతున్నారని వాటిని తాము తిప్పికొడతామని హెచ్చరించారు. గణేష్ ఉత్సవాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి జిఎస్‌టి రూపంలో ఐదు వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చుతున్నామన్నారు. హిందు భావజాలం మరింత పెంపొందించేందుకు ఈసారి 10లక్షల మంది యువతను ఇందులో భాగస్వామ్యం చేస్తున్నట్లు వివరించారు.ఈసమావేశంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ మాధవిలత, ఉత్సవ సమితి ప్రతినిధులు మాజీ కార్పొరేటర్ మెట్టువైకుంఠం, సుభాష్‌చందర్‌జీ, టి.ఉమామహేంద్ర, మహేందర్, రమేష్‌జీ, గౌతంరాజు, పెరిక శ్రీనివాస్, శ్రీరామ్‌వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న జిల్లా సిఈవో కృష్ణారెడ్డి

## నందిగామను సందర్శించిన జిల్లా సిఈవో

**నందిగామ, ఆగస్టు 7, ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రాన్ని బుధవారం జిల్లా సీఈవో సిహెచ్ కృష్ణారెడ్డి సందర్శించారు. స్థానిక జగ్జీవన్‌రామ్‌కాలనీలో నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహన పనులను ఆయన పరిశీలించారు. అనంతరం బాలింతల పౌష్టికాహారం విషయమై అక్కడున్న అంగన్‌వాడీ టీచర్లను ఆరా తీశారు. బరువు తక్కువగా ఉన్న పిల్లల పేర్లు నమోదు చేసి గర్భిణీస్రీలకు మంచి పౌష్టికాహారం ఇవ్వాలని సూచించారు. సీజనల్ వ్యాధుల బారీన పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుమతి పచాయతీ కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి హెల్త్ సూపర్‌వైజర్ చంద్రకళ ఎఎన్ ఎంలు రజిత స్వరూప అంగన్‌వాడీ టీచర్లు వరలక్ష్మి కమల సుజాత ఆశావర్కులు నీలమ్మ నవనీత దేవమ్మ సుజాత తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే



మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదయ్య, దశరథ్ నాయక్

**కడ్తాల్,ఆగస్టు 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కడ్తాల్ మండల మాజీ జడ్పీటిసి జర్పుల దశరథనాయక్ అందజేశారు. మండలంలోని సలార్పూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సాయిలు కుమారుడు కావలి గణేష్ అనారోగ్య కారణంగా బుధవారం మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పదివేలు, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు నుండి రూ. 5వేలు, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు నుండి 5 వేలు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి 5 వేలు, మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ 3 వేలు, నాయకులందరు కలిసి గణేష్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌కు కూడా ఐదు లక్షల ఎల్ఓసిని మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్ ఇప్పించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మనోధైర్యాన్ని కల్పించారు. అదేవిధంగా మండలంలోని కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన బోసు, జంగమ్మ కుటుంబానికి రూ. 5 వేలు, వల్లభుదాసు సత్తయ్య కుటుంబానికి 5 వేలు, చరికొండ గ్రామ పంచాయతీకి చెందిన వల్లభుదాసు సత్తయ్య కుటుంబానికి రూ. 5 వేలు, సాప చంద్రమ్మ కుటుంబానికి రూ.5వేలు మృతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ ఒక్కో కుటుంబానికి రూ. 5 చొప్పున 20 వేలు వారి కుటుంబాలకు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు నుండి ఆర్థిక సహాయం ఛైర్మన్ దశరథ్ నాయక్ అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రైతు కో ఆర్డినేటర్ వీరయ్య, మాజీ ఎంపిపి సువాలీ పంతు, మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు చందు, నరసింహ, బాబా, జైపాల్, గోపాల్, అంజత్, మల్లేష్, జగన్, గణేష్‌కుమార్, రాజేందర్, రాములు, యాదయ్య, వెంకటేష్, జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సన్మానం



బదిలీపై వెళ్తున్న సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం

**కడ్తాల్,ఆగస్టు 07 ప్రభాతవార్త :** మండలంలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను ఆలయ ట్రస్టు ఛైర్మన్ శిరోలి పంతునాయక్, ఇఒ స్నేహలత, ఆలయ అర్చకులు, సిబ్బంది శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. శ్రీ మైసమ్మ దేవత శివాలయ రామాలయ దేవస్థాంలో పని చేస్తున్న నలుగురు సిబ్బంది ఇద్దరు సీనియర్ అసిస్టెంట్‌లు బోడియా నాయక్, కనకదుర్గ దేవాలయం, అమీర్‌పేట్ పి. మల్లేష్, పెద్దమ్మ దేవాలయం జుబ్లీహిల్స్ ద్దరు జూనియర్ అసిస్టెంట్‌లు జి.దేవేందర్‌రెడ్డి, రామలింగేశ్వరస్వామి దేవస్థానం, రామేశ్వరం, రాయికల్, జి. రమాదేవి, ఆంజనేయస్వామి దేవస్థానం, కర్మన్‌ఘాట్‌కు బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పి భాస్కర్, ఉప ప్రధాన అర్చక: మాదారం యాదగిరి సిబ్బంది పి. క్రిష్ణ, బి. చంద్రయ్య, జి. రాములు, ఎస్.శ్రీనివాసులు, శ్రవణ్‌కుమార్, విజయ్‌కుమార్, మహేష్, పత్యనాయక్, హర్షవర్ధన్, వెంకటేష్, ఆనంద్, సంతోష్, భానుప్రకాష్, రవిందర్, కృష్ణయ్య, బిబి చారి, డిఎస్ శ్రీను పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**కడ్తాల్,ఆగస్టు 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో ఆశ్రమ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మొక్కలు నాటారు. కార్యక్రమానికి కడ్తాల్ మాజీ ఎంపిపి కమ్లిమొత్యానాయక్ స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హీరాసింగ్, మాజీ వార్డు సభ్యులు కె. తులసిరామ్, రాము సీతారాం, నరేష్, చందు, రమేష్, సుధీర్‌బాబు, వినోద్, గ్రామ కార్యదర్శి జంగయ్యగౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనునాయక్, వార్డెన్ బాలరాజు, కడ్తాల్ మండల ఆఫీసర్లు, మైసిగండి యువకులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అధికారులు, నాయకులతో కలిసి మొక్కలు నాటుతున్న శ్రీనివాస్‌గౌడ్

## కండ్లపల్లిలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**పూడూరు, ఆగస్టు 7, ప్రభారవార్త ;** పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి చేసిన సేవలు అభినందనీయమని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సోమన్‌గుర్తి శ్రీనివాస్ కొనియాడారు. పూడూరు మండల పరిధిలోని కండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామ పంచాయతీలో గత కొన్నిసంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, ఉపాధ్యాయులు నర్సింలు, ఆస్మా, పంచాయతీ కార్యదర్శి ఇ రాజేందర్‌గౌడ్‌లను గ్రామస్తులు, ఉపాధ్యాయులతో కలిసి శాలవా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఎన్ని ఇబ్బంధులు ఉన్నా గ్రామస్తులతో కలిసి ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి కృషిచేయడం అభినందనీయమన్నారు. పాఠశాలలో వాలంటీరు నియామకానికి ఆర్థికసాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ నాయకుడు అబ్బాస్‌ఖాన్ మాట్లాడుతూ పాఠశాలకు పంద్రాగష్టులోగా ల్యాప్‌ట్యాప్‌ను సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సన్మాన గ్రహితలు, ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, ఉపాధ్యాయులు నర్సింలు, ఆస్మా, పంచాయతీ కార్యదర్శి ఇ రాజేందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ కండ్లపల్లి గ్రామం ఉద్యోగస్తులకు కన్నతల్లి లాంటిదని అన్నారు. ఇక్కడ పనిచేసేందుకు ఎవ్వరు వచ్చినా గ్రామస్తుల పూర్తిసహాకార ఉండడం అభినందనీయమాన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులు ప్రసన్న, ఉపాధ్యాయులు అంజూ, మాజీ ఉప సర్పంచులు కిష్టయ్య, మహబూబ్‌అలీ, సొసైటీ మాజీ డైరెక్టర్ శ్రీశైలంగౌడ్, నాయకులు అబ్రహం, అంజయ్య, నరేష్, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలోని చెరువు, కుంటలకు నీటిని విడుదల చేయాలి

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్**

**గజ్వేల్, ఆగస్టు 7 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు నీరులేక ఎండిపోతున్నాయని, చెరువు కింద ఉన్న వ్యవసాయ భూములకు నీరు అందడంలేదని గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువు, కుంటల్లోకి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జానకిరామ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్‌యాదవ్ మాట్లాడుతూ నీళ్ళు, నిధులు, నియామకాలపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గజ్వేల్ ప్రజలకు నీళ్ళు అందని ద్రాక్షగా మిగిలిపోయాయన్నారు. పక్కనే మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులు ఉన్నా రైతులకు సకాలంలో నీళ్ళు అందడంలేదన్నారు. ప్రాజెక్టుల్లో నీటిని విడుదల చేసి కాలువల ద్వారా చెరువు, కుంటలను నింపాలన్నారు. రెండుమూడు రోజుల్లో చెరువు, కుంటల్లోకి నీరు విడుదల చేయకుంటే భారతీయ జనతా పార్టీ పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి సుమతి, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద వెంకట్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి ప్రసాద్, వెంకట్‌రెడ్డి, నర్సింహ్మా, బిజెపి సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, హరికుమార్, దువ్వల రాజుయాదవ్, కుంకుమ రాణి, కరుణాకర్, వినోద, మంతూరి మమత, పాతూరి మమత, చింత సరిత, నరేష్, వేణుగోపాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాలో 25,812 రైతులకు రెండు విడతల్లో పంట రుణమాఫీ : డీసీసీబీ ఏజీఎం రమేష్

**వెల్దుర్తి, ఆగస్టు7 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీలో భాగంగా రెండు విడతల్లో రుణమాఫీ చేయగా డీసీసీబీ ద్వారా 25,812 రైతులకు రుణమాఫీ జరిగిందని డీసీసీబీ ఏజీఎం రమేష్ అన్నారు. రెండు విడతల్లో రూ.125.65 కోట్ల మాఫీ జరిగిందని తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో డీసీసీబీ బ్రాంచ్‌లో 949 మంది రెండు విడతల్లో కలిపి రూ.3.76 లక్షల రుణమాఫీ జరిగిందన్నారు. 209 మందికి రూ. 138 కోట్ల పంట రుణాలను మళ్లీ పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా రుణమాఫీ జరిగిన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీసీబీలో అసైండ్ భూమి ఉన్న రైతులకు కేవలం పంట రుణాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక రైతుకు 1 లక్షా 59 వేల వరకు మాత్రమే రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. భూములు ఉన్న రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ రాయించుకొని వస్తే వారికి రుణం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అనంతరెడ్డి, బ్యాంక్ మేనేజర్ రవీందర్, సీఈవో సిద్ధయ్య, డైరెక్టర్లు రమేష్ చందర్, హనుమంతరావు, వెంకట్‌రెడ్డి, కిష్టాగౌడ్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దూర విద్యా విధానంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ తరగతిలో అడ్మిషన్లు

**-వెల్దుర్తి ఓపెన్ స్కూల్ సమన్వయకర్త సాంబయ్య**

**వెల్దుర్తి, ఆగస్టు7 ప్రభాతవార్త:** దూర విద్యా విధానంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఎలాంటి విద్యార్హతలు లేకుండా పదవ తరగతి దూర విద్యా విధానంలో చదివేందుకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని వెల్దుర్తి ఓపెన్ స్కూల్ సమన్వయకర్త సాంబయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆగస్టు 8 నుండి సెప్టెంబర్ 10 వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ స్వీహించబడతాయన్నారు. బడిని మధ్యలో మానేసిన విద్యార్థులు, గృహిణిలు, యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో ప్రవేశం పొంది విద్యార్హతలను సంపాదించుకోవచ్చని ఆయన విమర్శించారు. అడ్మిషన్ల కోసం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెన్ స్కూల్ సమన్వయకర్త సాంబయ్య, అసిస్టెంట్ సమన్వయకర్త ఛార్లెస్‌లను సంప్రదించాలన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్ఞానేశ్వర్

**వెల్దుర్తి, ఆగస్టు7 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం తూప్రాన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్ఞానేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని మందులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో ఆవరణలో స్వచ్ఛధనం.. పచ్చధనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రిల స్థితిగతులు, ప్రజలు సీజనల్ వ్యాధుల బారన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆసుపత్రికి సిబ్బందికి సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలన్నారు. అలాగే తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, సిబ్బంది, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయితీ ఈవో బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగస్వాములు కావాలి

**-మండల ప్రజలకు ఎంపిడిఓ శంకర్ పిలుపు**

**అల్లాదుర్గం, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపిడిఓ శంకర పిలుపు నిచ్చారు. బుధవారం మండల పరిధిలోని ముప్పారంలో మూడవ రోజైన బుధవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రజలకు మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శంకర్ మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షిస్తూ చెట్లుగా పెరిగేలా చూసుకోవాలన్నారు. చెట్లతో తమకు కలిగే ప్రయోజనాలపై ప్రజలకు వివరించారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలోని రోడ్లు, అంగన్‌వాడి కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలలను ఎంపిడిఓ పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గణేష్, టెక్నికల్ అసిస్టెంట్ రాహుల్, ఫీల్డ్ అసిస్టెంట్ మంగమ్మ, అంగన్‌వాడి టీచరు రమాదేవి, ఆశా వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ముప్పారంలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపిడిఓ శంకర్

## పాఠశాల పూర్వ విద్యార్థికి ఉపాధ్యాయుల ఆత్మీయ సన్మానం

**బెజ్జంకి, ఆగస్టు 7,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల 2013-16 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి మిషన్ భగీరథలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ప్రభుత్వం ఉద్యోగం సాధించిన సందర్భంగా బుధవారం ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్‌కౌర్, ఉపాధ్యాయ, సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థిని, తండ్రి రాజిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘన సత్కారం

**కొమురవెల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త :** కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం నుంచి సాధారణ బదిలీపై వెళ్తున్న ఉద్యోగలను బుధవారం తోటి ఉద్యోగులు, అర్చకులు, వేదిపండితులు ఇతర అన్ని విభాగాల సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించార. ఈ సందర్భంగా ఏఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, తదితరులు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని తెలిపారు. ఎక్కడ పని చేసిన స్వామి వారి అశీస్సులు ఉంటాయన్నారు. కార్యక్రమంలో దేవాలయలంలోని అన్ని విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**టిపిసిసి చేనేత విభాగం చైర్మన్ : గూడురి శ్రీనివాస్**

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందని టిపిసిసి చేనేత విభాగం చైర్మన్ గూడురి శ్రీనివాస్(ఎస్టీడి) అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం హైదారాబాద్‌లోని నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజాలో చేనేత కార్మికులకు చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చేనేత, జౌళిశాఖ కమిషనర్ శైలజరామన్ చేతులు మీదుగా 32 మంది చేనేత కార్మికులకు అవార్డులు, నగదు అందించి ఘనంగా సన్మానించినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా అయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. ప్రతి యేటా జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొనడానికి విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కమిషనర్: శైలజరామన్‌ను టిపిసిసి చేనేత విభాగం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించినట్లు వివరించారు.

## కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా ముందుకు సాగుతాం

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** మాజీ సిఎం కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర ఇంచార్జి కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని స్వగ్రామం చింతమడకలో బిఆర్ఎస్ నాయకులు బాకిషన్‌రావు, తేజేశ్వరరావులతో కలిసి తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేసిన చింతమడక గ్రామ రామాలయం ముఖ ద్వారాన్ని ప్రారంభించారు. పట్టాభి రామయ్య ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరుగించారు. అనంతరం పట్టాభి రామయ్య అలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మాజీ సిఎం కెసిఆర్ సూచనలతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా చింతమడకలో సీతారామ లక్ష్మణహనుమాత్ సమేత శ్రీ పట్టాభి రాముడి ఏకశిలా విగ్రహం ప్రతిష్టించామని తెలిపారు. చింతమడక గ్రామానికి ఎలాంటి అవసరం ఉన్న ముందుంటానని తెలిపారు. అంగవైక్యలంతో బాధపడుతున్న ఒక దివ్యంగునికి ఉచితంగా త్రీ వీలర్ మోపెడ్ అదించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు హంసకేతన్‌రెడ్డి, బాలయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**తొగుట, ఆగస్టు 7,ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉందని రైతుల పట్ల మరే పార్టీకి లేదన్నారు. రైతులకు సాగునీటికి ఇబ్బందులకు రాకుండా మల్లన్నసాగర్ జలాశయం నుంచి నీటిని తరలించే ప్రక్రియ మొదలు పెడుతున్నట్లు తెలిపారు. నాలుగు రోజులో నీటి పింపింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి మల్లన్న సాగర్ నుంచి నీటిని విడుదల చేస్తామన్నారు. ప్రతి పక్షలు లేనిపోని ఆరోపణలు చేసి రైతులను ఆందోళలనకు గురి చేయెద్దన్నారు. యేండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రైతుల రుణామాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసితీరిందన్నారు. ప్రతిపక్షలు చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆగస్టు 15లోపు రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసితీరుతారని తెలిపారు.

## నవజాత శిశువుకు తల్లిపాలే శ్రేష్టం

**తొగుట, ఆగస్టు 7, ప్రభాతవార్త :** నవజాత శిశువులకు తల్లిపాలు శ్రేష్టమని అంగన్‌వాడీ టీచర్లు రాణమ్మ, రేణుక, మరియారాణిలు అన్నారు. మండల పరిధిలోని బండారుపల్లి గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి అరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలన్నారు. తల్లి పాలు ముద్దు డబ్బా పాలు వొద్దన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు ఫౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అశకవిత, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## వరిగుంతం గేట్ వద్ద రోడ్డు ప్రమాదం.. వ్యక్తి మృతి

**కొల్చారం, ఆగస్టు7 ప్రభాతవార్త:** కొల్చారం మండలం వరిగుంతం సబ్ స్టేషన్ గేట్ వద్ద మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం కొల్చారం మండలంలోని వరిగుంతం సబ్ స్టేషన్ గేట్ వద్ద జరిగింది. ఆటో అదుపు తప్పి మిషన్ భగీరథ కట్ వాట్ ఫినిషింగ్‌ను ఢీకొంది. ప్రమాదంలో ఆటో నడుపుతున్న టేక్మాల్ మండలం అశింపల్లి గ్రామానికి చెందిన శంకరయ్య మృతి చెందాడు. ఘటన స్థలానికి ఏఎస్ఐ తారాసింగ్ చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**కొల్చారం, ఆగస్టు7 ప్రభాతవార్త:**

ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రమేష్ నాయక్ అన్నారు. బుధవారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో స్వచ్ఛధనం.. పచ్చధనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వసురాం తండాలో ఇంటింటికి వెళ్లి సందర్శించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రమేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ఇళ్లల్లో డ్రమ్ములు, కుండీలలో నిల్వ ఉన్న నీటిలో లార్వాలు ఉంటే నిటిని పారబోయించడం జరిగిందన్నారు. రోడ్లుపై ఉన్న గుంతల్లో, మురికి నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయించినట్లు తెలిపారు. మురికి కాలువలను శుభ్రం చేయించడం జరిగిందని, ఈ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా వంటి వ్యాధులు వచ్చే ఆస్కారం ఉంటుందని తెలియజేయడం జరిగిందన్నారు. అటువంటి వ్యాధులు వస్తే ఎలా నివారించుకోవాలో ఆరోగ్య సూచనలు ఇవ్వడం జరిగిందని వివరించారు. ఎవరైనా తండాలో జ్వరముతో గానీ, ఇంకా ఇతర వ్యాధులతో గానీ బాధపడితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసంలో సిద్దివినాయకుడికి ప్రత్యేక పజలు

**-హద్నూర్, కొత్తూర్, జహీరాబాద్ భక్తుల నిత్య దర్శనం**

**న్యాల్‌కల్/జహీరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** పవిత్ర శావణ మాసంలో నిత్యం కొంత సమాయాన్ని ఆధ్యాత్మికతకు కేటాయిస్తున్న భక్తులు గ్రామస్థుల మన్ననలు అందుకుంటున్నారు. న్యాల్‌కల్ మండల పరిధిలోని రేజింతల్, హద్నూర్ గ్రామాల శివారులోని స్వయంభూవు శ్రీ సిద్దివినాయక, శ్రీ వరసిద్ది వినాయక ఆలయాలను మండలంలోని హద్నూర్, జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి), జహీరాబాద్ పట్టణానికి చెందిన 50 మంది భక్తులు దైవదర్శనం చేసుకుంటున్నారు. నిత్యం వేకువ జామున బ్రహ్మముహూర్తంలో (ఉదయం 5 గంటల లోపు) హద్నూర్ గ్రామం నుంచి 25 మంది వరకు భక్తులు ద్విచక్ర వాహనాలపై స్వామి వారిని స్మరిస్తూ హద్నూర్, రేజింతల్ ఆలయాలకు చేరుకుని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రావణ మాసం చివరి రోజున ఆలయంలో కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో సిద్దివినాయక ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించి అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నారు.



## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**తలకొండపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త** తెంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రథమ మహాసభల కరపత్రాలను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర జర్నలిస్టులు ఈ నెల 21 రవీంద్రభారతిలో జరిగే ప్రథమ రాష్ట్ర మహాసభలను విజయవంతంచేయాలని అన్నారు. ప్రభుత్వ జర్నలిస్టు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్ మాదిగ రాష్ట్ర నాయకులు దరువుల శంకర్ మాదిగ జిల్లా నాయకులు తూర్పు శ్రీనయ్య పోతుగంటి గణేష్ మహేష్ గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



**తలకొండపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త** దేవునిపడకల్ గ్రామంలో మంగళవారం నాడు కానుగుల జంగమ్మ హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం తన సహచరులతో కలిసి వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అ ంత్యక్రియల ఖర్చుల నిమిత్తంతనవంతు సాయంగా 3000 వేల రూపాయలు ఇచ్చారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి తరపున 3000 లు, శతాబ్దిటౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తరుపున 5000 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుమారులు నర్సింహ సత్యనారయణ మేస్త్రీ కృష్ణయ్య రామస్వామి భిక్షపతి మాజీ ఎంపిటిసి జోరు రమేష్ అంజయ్య మల్లేష్ శ్రీను పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం పట్టివేత

**ధారూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త**



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని అంపల్లి చౌరస్తా వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పదంగా నాగారం వైపు నుంచి వస్తున్న ఆటోను ఆపి పోలీసులు తనిఖీ చేశారు. అందులో 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించి తాండూర్‌కు చెందిన నసార్ మియను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తదుపరి విచారణకు తహసీల్దార్‌కు అప్పగించారని ఎస్ఐ తెలిపారు.

## ఉపాధ్యాయులకు బదిలీలు సహజం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు**



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించిన ముజాహిద్పూర్ గ్రామస్తులు

**కుల్కచర్ల, ఆగస్టు 7, ప్రభాతవార్త** ఉపాధ్యాయులకు బదిలీలు సహజమే అని కా ంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలో బదిలీలపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలు వచ్చిన కొత్త ఉపాధ్యా యులను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పడిగెల ఆనంద్ పోమాల అనంతయ్య పెంటన్న గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు.

## పరిగి సివిల్ కోర్డు ఏజిపిగా బాలము కుంద



**కుల్కచర్ల, ఆగస్టు 7, ప్రభాతవార్త** పరిగి సివిల్ కోర్డు ఏజిపిగా అడ్వకేట్ చెలిమిల్ల బాల ముకుందం ఎన్నికయ్యారని కాంగ్రెస్‌పార్టీ బ్లాక్‌టు అధ్యక్షుడు కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ కోర్టులోవిజయవంతమైన లాయర్‌గా పేరు తెచ్చుకున్న బాలముకుంద ఏజీపిగా ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారు అనంతరం ఆయను శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రదానకార్యదర్శి భక్త కుమార్ విటల్ ఎన్ వెంకట్‌రాములు మొగులయ్య కృష్ణ శ్రీను వెంకట్ సుదర్శన్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ కళాకారులకు జీవన భృతి కల్పించాలి

**-జన చైతన్య కళా సంస్థ అధ్యక్షులు ఎల్లయ్య**

**గుమ్మడిదల, ఆగస్టు7 ప్రభాతవార్త:** ఉమ్మడి జిన్నారం మండల పరిధిలోని జన చైతన్య కళా సంస్థ కళాకారులు తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పోషించినా తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగాల విషయంలో అన్యాయం జరిగినట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జన చైతన్య కళా సంస్థ అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ తాము 1996 నుండి కుటుంబ నియంత్రణ, బాల కార్మిక వ్యవస్థ, అక్షరాస్యత, మూడనమ్మకాల నిర్మూలన, ఎయిడ్స్, వన సంరక్షణ సమితి, పర్యావరణపై, మహిళా చైతన్యంపై, మద్యపాన నిషేధంపై అనేక కళా ప్రదర్శనలు నిర్వహించినప్పటికీ ఎలంగాణ మలిదశ ఉద్యమంలో వేలాది వేదికలపై గోసి గొంగడేసి, కాలి గజ్జెలు కట్టి ధూంధాం నిర్వహించడం జరిగిందని, అయినప్పటికీ తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యోగాల విషయంలో తమకు అన్యాయం జరిగిందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.